నవతెలంగాణ 1
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
మంగళవారం 24 జనవరి 2023

దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

దళితబంధు పథకానికి వెంటనే నిధులు విడుదల చేయాలని, రాజకీయ జోక్యం లేకుండా ఈ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో రేపు(బుధవారం) జిల్లా కలెక్టోరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ తెలిపారు. దళితుల ందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో సోమవారం జరిగిన కేవీపీఎస్ కార్యకర్తల సమావేశంలో మానిక్ మాట్లడుతూ.. 2022- 23 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధుకు రూ.17,700 కోట్లు కేటాయి చిందన్నారు. అయితే పది నెలలు గడుస్తున్నా డబ్బులు మాత్రం విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వం తొలుత ప్రకటించినట్టుగా నియోజకవర్గంలో 1500 మందికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలు నిర్వహించి అర్హులైన వారికే ఈ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా కమిటీ సభ్యులు దాస్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తన కలిగిన 68 మంది హిస్టరీ షీట్స్ క్లోజ్

నవతెలంగాణ-నారాయణఖేడ్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సబ్-డివిజన్‌కు చెందిన సత్ప్రవర్తన కలిగిన 68 మంది హిస్టరి షీట్స్‌ను ఎస్పీ ఎం. రమణకుమార్ క్లోజ్ చేశారు. వారితో ఎస్పీ స్వయంగా మాట్లా డుతూ.. ఇకనుంచైనా మంచిగా ఉండాలన్నారు. వారు ఎక్కడ నివసిస్తున్నారు.. ఎక్కడ పని చేస్తున్నారనే అన్ని విషయాలను అడిగి తెల్సుకున్నారు. గతంలో చేసిన పొరపాటులను తిరిగి పు నరావృతం కాకుండా బాధ్యత గల పౌరులుగా జీవించాలన్నారు. మళ్ళీ నేరం చేస్తే తిరిగి షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఖేడ్ డీఎస్పీ బాలాజీ, సిఐ రామకృష్ణ రెడ్డి, కంగ్టి సిఐ రాజశేఖర్, ఖేడ్ సబ్-డివిజన ఎస్సైలు వెంకట్ రెడ్డి, లక్ష్మన్, దశరథ్, ప్రశాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వస్తువుల అమ్మకానికి 27న బహిరంగ వేలం

నవతెలంగాణ-సంగారెడ్డి

పనిచేయని ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు (ఈ-వ్యర్థాలు), కంప్యూటర్ విడిభాగాలు, ఫర్నిచర్, టెంట్లు, సైడ్ వాల్స్, హెల్మెట్స్, పనికిరాని ఇనుప, ప్లాస్టిక్ వస్తువులు, జనరేటర్స్ అమ్మకం కోసం ఈనెల 27న ఉదయం 10:30 గంటలకు జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్ సంగారెడ్డిలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ రమణ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల బిడ్డర్లు తమ ఆధార్ కార్డుతో బహిరంగ వేలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

18ఏండ్లు పైబడిన ప్రతీ ఒక్కరూ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గణేష్‌పూర్ సర్పంచ్ లక్ష్మి, డీఎల్పీఓ రాఘవరావు సూచించారు. గణేష్‌పూర్‌లో కొనసాగుతున్న రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని సోమవారం డీఎల్పీఓ పరిశీలించారు. ప్రజలు చురుగ్గా కార్యక్రమంలో పాల్గొంటున్నారని వైద్యులు తెలిపారు. ఎంపీడీఓ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ బుర్రా గౌసోద్దిన్, సెక్రెటరీ ఈశ్వర్, డాక్టర్ సుపెన్ చక్రవర్తి, శ్రీదేవి, హెచ్ఎం మురళి, నాయకులు రాజు, శివకుమార్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.



గ్యాస్ వాడకంపై వినియోగదారులకు అవగాహన

నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రంలోని ఎల్గోయి గ్రామంలో కె.ఎస్.ఎస్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో గ్యాస్ వినియోగదారులకు సేఫ్టీ క్లినిక్ పేరిట సోమవారం అవగాహన కల్పించారు. గ్యాస్ ఏవిధంగా వాడాలి, ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎలా జాగ్రత్త పడడం లాంటి వాటిని ప్రత్యక్షంగా వివరించారు. ఒకవేళ గ్యాస్ లీకేజ్ అవుతున్నట్టు తెలిస్తే వెంటనే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా గ్యాస్ ఇంధనం ఏ విధంగా పొదుపుగా వాడుకోవాలో తెలియజేశారు. కె.ఎస్.ఎస్ ఇండియన్ గ్యాస్ డిస్టిబూటర్ మేనేజర్ శ్రీనివాస్, డెలివరీ బాయ్స్ నర్సింలు, సిద్ధన్న, గ్రామ పెద్దలు, గ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు.



సంగమేశ్వర పాఠశాలలో ఆటల పోటీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగమేశ్వర ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు 3 రోజులుగా కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, మ్యూజికల్ చైర్ లాంటి ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు 26న బహుమతులు అందజేయనున్నారు. ఆటలు పోటీలు మానసిక ఉల్లాసానికి దోహంద చేస్తాయిన హెచ్ఎం కాంతారెడ్డి అన్నారు. ఉపాధ్యాయులు శివ కుమార్, కృష్ణారెడ్డి, విద్యార్థులు ఉన్నారు.



కేవీపీఎస్ మండల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కల్హేర్

అంబేద్కర్, ఫూలే వంటి మహనీయుల ఆశయల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కల్హేర్ తహసిల్దార్ నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రమైన కల్హేర్‌లోని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)2023 నూతన కాలమానిని క్యాలెండర్‌ను స్థానిక ఎంపీడీవో, డిప్యూటీ తాసిల్దార్ పాషా, ఎంఈఓ శంకర్, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు కొటారి నరసింహులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలు లక్ష్యాలు ప్రతిభిమించే విధంగా మహనీయుల ఫోటోలు, నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ ఫౌండేషన్ నిర్వహికులు టి,రాజ్ కుమార్, కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షులు బాబూరావు, అశోక్, జి.బిమయ్య, బుమెష్,రమేష్, మల్లయ్య రాజ్, మల్లేష్ పాల్గొన్నారు.



ముగిసిన రుక్మాపూర్ క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రుక్మాపూర్‌లో వారం రోజులుగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం రోజున ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో అల్గోల్, రుక్మాపూర్ తాండా జట్లు తలపడగా.. అల్గోల్ జట్టు విన్నర్‌గా నిలిచింది. కాగా గెలిచిన ఆల్గోల్ జటుకు రూ.25వేలు, రన్నర్‌గా నిలిచిన రుక్మాపూర్ తాండా జట్టుకు రూ.12వేల నగదు బహుమతితో పాటు కప్పును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కే.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ఫైనల్ మ్యాచ్‌కు వచ్చిన కాంగ్రెస్ నాయకులు కె. భాస్కర్ రెడ్డి, ముంగి శ్రీనివాస్ రెడ్డిని క్రికెట్ నిర్వాహకులు శాలువా పూలమాలతో సన్మానించారు. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ మైపాల్, గోపాల్ రెడ్డి, సక్కులాల్, సురేష్, రమేష్, సీతారాం ఉన్నారు.

ప్రజావాణిలో.. భూ సమస్యల వెల్లువ

- 55 అర్జీల్లో.. 30 భూ సమస్యలవే
- తహసీల్దార్లు పట్టించుకోని వైనం
- పౌతీ, భాగ పంపిణీ..
- అసైన్డ్ భూముల బాధితులే అధికం
- కలెక్టర్, అదనపు కలెక్టర్లకు బాధితుల మొర



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమలో జిల్లాలోని వివిద ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డితో పాటు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు కలెక్టరేట్‌కు వచ్చి ప్రజావాణిలో తమ సమస్యల్ని అధికారులకు విన్నవించారు. సమస్యను వివరిస్తూ అందుకు సంబంధించిన ఆధార పత్రాలతో కూడిన వినతిపత్రాల్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా అర్జీలు స్వీకరించారు. అనేక మందితో మాట్లాడారు. సమస్య ఏమిటో అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖ అధికారుల్ని పిలిచి సమస్యల గురించి మాట్లాడారు. పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్‌కు వచ్చిన అర్జీలను పరిశీలిస్తే 60 శాతం భూ సమస్యలకు సంబంధించినవే ఉన్నాయి.

కొండాపూర్ మండలంలోని గుంతపల్లికి చెందిన పార్వతమ్మ అనే మహిళ తనకు రావాల్సిన భూమి సమస్య కోసం ప్రజావాణికి వచ్చింది. మూడు నెలలుగా ఆమె ఆ సమస్య పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తునే ఉంది. పార్వతమ్మ తండ్రికి ముగ్గురు కూతుళ్లున్నారు. పార్వతమ్మతో పాటు మరో ఇద్దరున్నారు. తండ్రి పేరిట సర్వే నెంబర్ 71లో 3.18 ఎకరాల భూమి ఉంది. అట్టి భూమి ముగ్గురు కూతుళ్లకు వారసత్వంగా రావాల్సి ఉంది. అందులో ఒక కూతురు మాత్రమే తండ్రి భూమిని పట్టా చేయించుకుంది. మిగతా ఇద్దరు వాటా కోసం కోర్టును ఆశ్రయించారు. విచారించిన కోర్టు ముగ్గురు కూతుళ్లకు సమాన వాటాగా పట్టా చేయాలని తీర్పు ఇచ్చింది. అట్టి తీర్పు ఆధారంగా పార్వతమ్మ పేరిట 1.6 ఎకరాల భూమి పట్టా చేయాలని తహసీల్దారుకు అర్జీ పెట్టుకుంది. అక్కడ ఎవరూ పట్టించుకోకపోవడంతో మూడు నెలలుగా ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వీరారెడ్డికి అర్జీ పెడుతూ తిరుగుతనే ఉంది. ఇంత వరకు పట్టాకాలేదు. ఈ సోమవారం కూడా పార్వతమ్మ భర్త, కొడుకు వచ్చి అదనపు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. కోహీర్ మండలంలోని వెంకటాపూర్‌కు చెందిన కొంశడపల్లి ప్రభాకర్ తండ్రి కిష్టయ్య 4 ఎకరాలు, అతని తల్లి తుల్జమ్మకు 2.20 ఎకరాల భూమి ఉంది. ఇట్టి భూమిని ప్రభుత్వం సేకరిస్తుంది. స్థానిక ఆర్డీఓ మాత్రం ఐదు ఎకరాలకు మాత్రమే నష్టపరిహారం ఇస్తామని ఆర్డీఓ చెబుతున్నాడంటూ ప్రభాకర్ ప్రజావాణిలో పిర్యాదు చేశారు. 6.22 ఎకరాలకు ఇవ్వాలని కలెక్టర్‌ను వేడుకున్నాడు. స్థానిక ఆర్డీఓ ఇబ్బంది పెడుతున్నాడంటూ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రతి ప్రజావాణిలో భూ సమస్యల గురించి బాధితులు అధిక సంఖ్యలో వస్తున్నారు. మిగతా 28 మంది భూముల సమస్యలు కూడా న్యాయమైనవే. వాటిని పరిష్క రించాల్సిన తహసీల్దార్లు ఇబ్బందులు పెడు తున్నందునే తాము కలెక్టరేట్‌కు వస్తు న్నామని పలువురు బాధితులు పేర్కొంటున్నారు. ఈ ప్రజావా ణిలో 55 అర్జీలు వస్తే అం దులో 30 భూ సమస్యలవే ఉన్నాయి. అంటే తహసీలా ్దర్ల పనేంటో అర్థమవుతోంది.

సోమవారం నిర్వహించే ప్రజావాణి ప్రజలెదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే వేదిక. ఉన్నతాధికారులు స్పందిస్తారనే ఆశ. అర్జీలను తీసుకుంటున్న కలెక్టర్, అదనపు కలెక్ట ర్లు వాటిని పరిశీలించి పరిష్కరించాలని సంబం ధిత అధికారులను ఆదేశిస్తున్నారు. కింది స్థాయిలో సమస్యలు మాత్రం పరిష్కారం కా వట్లేదు. ఏవో సాకులు చెప్పి తిప్పు కోవడం, పట్టించుకోకపోవడం, డబ్బులు డిమాండ్ చేయడంతో ప్రజలు ప్రజావాణికే వస్తున్నారు.

రెవెన్యూ ప్రక్షాళన అయినా మారరా..?


భూ సమస్యల్ని పరిష్క రించడంలో తహసీల్దార్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల కలెక్టర్ రెవెన్యూ ప్రక్షాళనకు పూనుకున్నా మార్పురాలేదు. తహసీల్దారు, సూపరిండెండెంట్‌లను ఒకే సారి బదిలీ చేశారు. పది రోజుల పాటు కలెక్టరేట్‌లో ప్రత్యేక క్యాంపులు పెట్టి భూ సమస్యల్ని పరిష్కరించారు. ఆ తర్వాత పాత పద్ధతే కొనసాగుతుంది. అందుకే ప్రజావాణికి భూ సమస్యల అర్జీలే 70 శాతం వస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, సాంకేతిక ఇబ్బందుల వల్ల భూ సమస్యలు పరిష్కారం కావట్లేదు. అసైన్డ్ భూములను వారసులకు పౌతీ చేయాలని, భాగపంపిణీ, సర్వే నెంబర్లు, భూమి కొలతల తేడాలు, కబ్జా గురవ్వడం వంటి పరిష్కారం కాకనే ప్రజావాణికి వస్తున్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

– కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్, సంగారెడ్డి

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించాం. ప్రతి వారం వస్తున్న అర్జీల్లో భూములకు సంబంధించినవే ఎక్కువ ఉంటున్నాయి. చాలా కాలంగా భూములకు సంబంధించి వివాదాలు, కోర్టు కేసులు, సాంకేతిక సమస్యలతో రికార్డుల తప్పుల వంటి సమస్యలున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. రెవెన్యూ ప్రక్షాళన వల్ల చాలా సమస్యలు పరిష్కరించ బడ్డా యి. కొన్ని చిక్కు సమస్యలు, కాగితాలు సరిగ్గాలేనివే పెండిం గ్‌లో ఉంటున్నాయి. వాటిని కూడా వీలైన మేరకు పరిష్కారం చేస్తున్నాం.

డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వండీ సారూ



కంది మండలంలోని మామిడిపల్లికి చెందిన ఇటిక్యాల రంగయ్య రెండు కాళ్లలేని వికలాంగుడు. స్వంత ఇళ్లలేదు. ఆస్తులేమీ లేవు. కిరాయి ఇంట్లో ఉంటున్నాడు. కందిలో ఇటీవల డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారు. అందులో నిరుపేద, వికలాంగుడైన రంగయ్యకు ఇవ్వలేదు. పలు మార్లు అర్జీ పెట్టుకున్నాడు. సోమవారం కూడా కలెక్టర్‌ను కలిసి విన్నవించాడు. నాబోటి నిరుపేదకు సాయం చేయండీ సారూ అంటూ చేతులెత్తి దండం పెట్టి వేడుకున్నాడు.

– ఇటిక్యాల రంగయ్య, వికలాంగుడు



బండారు మయం.. మల్లన్న క్షేత్రం

- ఘనంగా పెద్దపట్నం అగ్నిగుండాలు
- మల్లన్న నామస్మరణతో మార్మోగిన తోటబావి ప్రాంగణం





నవతెలంగాణ-కొమురవెల్లి

అంగరంగ వైభవంగా ప్రారంభమైన కొమురవెల్లి మల్లన్న జాతరలో.. సోమవారం పట్నం వారం కావడంతో ఆలయమంతా బండారి మయమైంది. చిన్నాపెద్దా, ముసలిముతకా అనే తేడా లేకుండా ఆ కోర మీసాల మల్లన్న దర్శనానికి క్యూ కట్టారు. అశేషంగా తరలి వచ్చిన భక్తులు మల్లన్న నామస్మరణ చేస్తుండగా.. శివసత్తులు బండారి చల్లుకుంటూ భక్తిని చాటుకున్నారు. కాగా అగ్నిగుండాలు, పెద్దపట్నం చూడడానికి సందర్శకులు కిక్కిరిసి వచ్చారు.

కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి క్షేత్రంలోని ఆలయతోట బావి ప్రాంగణంలో పట్నం వారాన్ని పురస్కరించుకొని అగ్నిగుండాలు, పెద్దపట్నం ను హైదరాబాదుకు చెందిన యాదవ భక్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్నం వారం అగ్నిగుండాలతో మల్లన్న క్షేత్రంలో 2023 జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ తోటబావి ప్రాంగణంలో మల్లన్న కళ్యాణ మండపం వద్ద అడ్నిగుండాలు, పెద్దపట్నం నిర్వహించడంతో మల్లన్న నామస్మరణంతో మారుమోగింది. సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన మానుక పోచయ్య యాదవ్ కుటుంబ సభ్యులు, దుర్గాప్రసాద్ యాదవ్, యాదవ సంఘ బృందం శివసత్తులు, భక్తుల ఆధ్వర్యంలో పెద్ద పట్నం, అగ్నిగుండాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపురం నుంచి తోటబావి వరకు అగ్నిగుండాలనూ, పెద్దపట్నంనూ తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తోటబావి వద్ద మల్లన్న కళ్యాణ మండప ఆవరణలో తోటబావి ప్రాంగణంలో శివసత్తులు బండారు (పసుపు) చల్లుకోవడంతో మొత్తం పసుపు మయ మయింది. అగ్నిగుండాల కోసం ఐదు క్వింటాళ్ళ సమిధలు పేర్చి వాటిని భగభగ మండేనిప్పు రవ్వలుగా తయారు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, మహాదేవుని చిన్న మల్లికార్జున్ మహాదేవుని సాంబయ్యలు ఉత్సవ విగ్రహాలను తీసుకొని ఆలయగర్భగుడి నుంచి తోటబావి వద్ద అగ్నిగుండాలు. పెద్దపట్నం వద్దకు భజనలు చేస్తు ఊరేగింపుగా వచ్చి అగ్నిగుండాలు దాటారు. అనంతరం శివ సత్తులు యాదవ భక్తులు అగ్నిగుండాలను దాటుతూ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తుల తిరుగు ప్రయా ణంలో కొండ పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి తిరుగు ప్రయాణం చేస్తారు. హైదరాబాద్ యాదవ సంఘం నాయకులు పాల్గొని అగ్ని గుండాలనూ నిర్వహించారు. అనవాయి ఎతీ ప్రకారంగా హైదరాబాద్ యాదవ భక్తులకు శివస త్తుల కు కొత్త బట్టలు పెట్టి ఆలయ ఈఓ బాలాజీ, ఆలయ చైర్మెన్ గీస భిక్షపతి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది భక్తులను ఘనంగా సన్మానించారు. ఏఈఓలు వైరగ్యం అంజయ్య, సూపరిం టెండెంట్ నీలచంద్రశేఖర్, ఆలయ అధికారులు పర్యవేక్షించారు

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం..

– డీసీపీ(అడ్మిన్) మహేందర్

ఆలయతోట బావి ప్రాంగణంలో పట్నం వారాన్ని పురస్కరించుకొని అగ్నిగుండాలు, పెద్దపట్నం ను దృష్టిలో ఉంచుకొని సోమవారం రోజున పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశామని హుస్నాబాద్ ఏసిపి మహేందర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మొదటి వారం అగ్నిగుండాలు, పెద్దపట్నం సందర్భంగా 400 పోలీసులు విధులు నిర్వహించారు అని తెలిపారు.

పట్నంవారం మల్లన్న ఆదాయంరూ 50 లక్షలు..

కొమురవెల్లి మల్లికార్జున స్వామి పట్నం వారం ఆదాయం సుమారురూ 50 లక్షలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. శని, ఆదివారంలో ఆర్జితసేవాలు, గదులు, దర్శనాలు, ప్రసాద విక్రయాలు తదితర వాటి ద్వారా రూ 40,98,300 స్వామి వారి బాజానకు సమకూరినట్లు. తెలిపారు. సోమవారం సుమారు రూ. 10 లక్షలు సమకూరే అవకాశం ఉందని తెలిపారు.



పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం

నవతెలంగాణ-జహీరాబాద్

పొగాకు ఉత్పత్తుల వాడకంతో ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, ప్రతీ ఒక్కరూ పొగాకు వాడకంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలో బస్టాండ్ దగ్గర, రైల్వే స్టేషన్, ఇతర చౌరస్తా వద్ద జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యువకులు, పొగాకు సేవించే వారికి అవగా హనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పొగాకు ఉత్పత్తులైన బీడీ చుట్ట, సిగరెట్, జరదా, తంబాకు, పాన్ మసాలా లాంటి వాటిని ఉపయోగించరాదన్నారు. వీటి వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్ నోటి క్యాన్సర్, శ్వాస కోస, గుండె సంబ ంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. బహి రంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ.200 జరిమానా విధిస్తారన్నారు. పొగాకు ఉత్పత్తుల పోస్టర్లను అడ్వర్టైజ్‌లను వేయడం సెక్షన్ 5 ప్రకారం నేరమ న్నారు. ఈ చర్యకు రెండేండ్ల పాటు జైలు శిక్ష విధిస్తా రన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేంకు జిల్లాలోని వివిధ పబ్లిక్ ప్లేస్ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పొగాకు వాడకానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని అప్పుడే వారి ఆరోగ్యం బాగుంటుం దన్నారు. పోలీస్ సిబ్బంది రాములానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లూరులో పల్లె జాతర

- ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా పుల్లూరు బండ
- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

పుల్లూరు బండ జాతర.. ఓ పల్లె జాతరను తలపిస్తున్నదని.. ఆధ్యాత్మక పర్యాటక కేంద్రంగా పుల్లూరు అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం పుల్లూరు బండ జాతర మూడో రోజు స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దినదినా అభివృద్ధి చెందుతున్నదన్నారు. స్వరాష్ట్రం సిద్ధించిన వెంటనే పుల్లూరు బండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కొండపై వివాహాలు చేసుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పుల్లూరు బండ క్షేత్రం మూడ్రోజులపాటు అత్యంత వైభవంగా కన్నుల పండుగ్గా సాగిందన్నారు. అనంతరం దేవాలయ నూతన పాలక మండలిని మంత్రి శాలువతో ఘనంగా సన్మానించారు. ఒకనాడు ఈ ప్రాంతంలో సాగు, తాగునీరు రెండు లేకుండేదని.. రంగనాయక సాగర్ ద్వారా గోదావరి జిల్లాలు బండకింది నుండి కాల్వ ద్వారా నీళ్ల తెచ్చి స్వామి పాదాలు కడిగామన్నారు. అదేవిధంగా బండ పైన 50 లక్షలతో దేవాలయం పక్కన కళ్యాణమండపం నిర్మించామన్నారు. ఇటీవలే మరో 50 లక్షలు దేవాదాయ శాఖ ద్వారా మంజూరు చేసుకున్నామన్నారు. ఈ నిధులతో భక్తుల సౌకర్యార్థం కాటేజ్ ల నిర్మాణం చేపడతామన్నారు. భవిష్యత్తులో పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి ఆధ్యాత్మికంగా అద్భుతంగా అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంతకుముందు శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని సిద్దిపేట సిపి శ్వేత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్,వైదిక నిర్వాహక అర్చకులు కృష్ణమాచార్యులు, ఆలయ వంశపారంపర్య చైర్మన్ కల్వకుంట్ల రంగాచార్యులు, సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, ఎంపిటిసి కొంచెం లతా వెంకట్, ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, ఎస్సై కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మతోన్మాద మూక దాడులను అరికట్టాలి

- దళితులు, అభ్యుదయవాదులపై దాడులు
- మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి
- వామపక్ష, సామాజిక ప్రజా సంఘాల నేతల డిమాండ్
- సంగారెడ్డిలో స్వేచ్ఛా జేఏసీ ఆధ్వర్యంలో మానవహారం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'అభ్యుదయ వాదులు, అంబేద్కర్ వాదులు, టీచర్లు, హేతువాదులు, నాస్తికులపై మతోన్మాదులు జరుపుతున్న మూకదాడులను అరికట్టాలి. మతోన్మాద దుండగులను చట ప్రకారం కఠినంగా శిక్షించాలి. బాధితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలి. జైల్లో ఉన్న వారిని వెంటనే విడుదల చేయాలి' అని డిమాండ్ చేస్తూ స్వేచ్ఛా జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఐబి సెంటర్ వద్ద సీపీఐ(ఎం), కేవీపీఎస్, సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. మాణిక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. రాజయ్య, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, మార్పు కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.ఆర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, ఇమ్మయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, ఎస్ఎస్టీ ఉపాధ్యక్షులు బస్వారాజ్, పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షులు లలిత మాట్లాడుతూ భావ ప్రకటనా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత అన్నారు. ఎవరైనా ఏదైనా చట్ట వ్యతిరేకంగా చట్ట విరుద్ధంగా మాట్లాడినా ప్రవర్తించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతాన్ని అడ్డం పెట్టుకొని అధికారంలోకి రావాలని ఆరాటపడుతున్న మతోన్మాద రాజకీయ శక్తులు ఆడుతున్న రాజకీయ వికత క్రీడలో భాగంగానే అభ్యుదయవాదులు, అంబేద్కర్ వాదులు, హేతువాదులు, నాస్తికులు, బహుజనులపై దాడులు జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్రలో డా.నరేంద్ర దభోల్కర్, డా.గోవింద్ పన్సారే, కర్నాటకలో ప్రొ.ఎం.ఎం. కల్బుర్గి, గౌరి లంకేష్‌ల హత్యలతో ఆడిన రాజకీయ వికత క్రీడనే తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆడాలని మతోన్మాద శక్తులు మూకదాడులకు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా నాస్తికత్వాన్ని ప్రచారం చేస్తున్న బైరి నరేష్ పై, పాటలు పాడుతున్న రేంజర్ల రాజేష్ పై మతోన్మాద మనువాద శక్తులు దాడులు చేస్తున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతంలోని కోటగిరి గ్రామంలో పాఠశాలలో పని చేస్తున్న దళిత టీచర్ మల్లికార్జున్‌ను అత్యంత దారుణంగా అవమానించి, తన నమ్మకాలకు విరుద్ధంగా గుడిలోకి తీసుకెళ్లి బలవంతంగా క్షమాపణలు చెప్పించి బొట్టుపెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ శరత్‌కు వినతి పత్రం అందజేశారు. కేవీపీయస్ జిల్లా అధ్యక్షులు పి అశోక్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దాస్ కొత్తపల్లి మహేష్, నాయకులు మల్లేష్, ప్రభు దత్తు, సామాజిక సంఘాల నాయకులు మల్లన్న, నాగన్న, భాను, తేజ, పోతురాజు, పవన్, ప్రజాసంఘాల నాయకులు మహేష్, ఐద్వా జిల్లా నాయకులు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ శరత్.. అడిషనల్ కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డితో కలసి కేవీపీఎస్ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్, ఫూలే, పెరియార్ లాంటి అనేక మంది మహనీయుల ఫోటోలు, వారి ఆశయాలు ప్రతిబింబించే విధంగా క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్‌ను అభినందించారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా నాయకులు దాస్, కొత్తపల్లి మహేష్, తంగడపల్లి మల్లేశం, సామాజిక ప్రజాసంఘాల నాయకులు బస్వరాజ్, వేణు, సురేష్, నర్సింగరావు, భానుతేజ, పోతరాజు పవన్, బేలూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జోగిపేట



శ్రీ సోమవంశ క్షత్రియ సమాజ్ జోగిపేట కమ్యూనిటీ హాల్‌ను సోమవారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రారంభించారు. కమ్యూనిటీ హాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అసంపూర్తిగా ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, జెడ్పీటీసీ రమేష్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు సుమిత్రా సత్యం, చందర్, దుర్గేష్ మాజీ మార్కెట్ చైర్మన్ మనసంపల్లి మల్లికార్జున్, మాజీ ఎంపీపీ రామగౌడ్, తలేల్మా సర్పంచ్ లింగాగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఉదయ్ భాస్కర్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో భవాని మాత సేవాలాల్ మహారాజు మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆల్ ఇండియా బంజారా సేవాలాల్ సంఘం జోగిపేట పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామావత్ చందర్ నాయక్, శంకర్ నాయక్‌లు కోరారు. సోమవారం అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్నేండ్లుగా లంబాడి కులస్తులు జోగిపేటలో నివసిస్తున్నారని, పట్టణంలో వారికి ఇప్పటివరకు సేవాలాల్ మహారాజు మందిరం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ మందిర నిర్మాణానికి ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తుందని, అందులో భాగంగా తమకు కూడా స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు.



మహనీయుల ఆశయసాధనలో యువత ముందుండాలి

నవతెలంగాణ-కంగ్టి

మహనీయుల ఆశయ సాధన కోసం యువత ముందుండాలని డిప్యూటీ తహసీల్దార్ ఎం.డి జుబేర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన కంగ్టిలో కేవీపీఎస్ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయుల లక్ష్యాలు, ఆశయాలు ప్రతింబించేలా క్యాలండర్ ముద్రిండం అభినందనీయమన్నారు. అంబేద్కర్, ఫూలె, పెరియార్ వంటి మహానాయకుల త్యాగాలతో సమాజంలో అందరికి మేలు జరిగిందని.. వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండలాధ్యక్షులు రాహుల్, సహాయ కార్యదర్శి, విఠల్, సీమన్, పండరి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపుకోసం కృషి చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి

తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మునిపల్లి మండల విద్యాధికారి డాక్టర్ సి.దశరథ్ సూచించారు. మండలంలోని లింగంపల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థుల యొక్క ప్రతిభను పరిశీలించారు. అనంతరం అక్కడ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి త్వరలో అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేయిస్తామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు మల్లేశం, యూనుస్ అహ్మద్, ఇర్ఫాన్ తదితరులున్నారు.



ఇబ్బందుల్లేకుండా వెంటనే కంటి పరీక్షలు చేయాలి

నవతెలంగాణ-కల్హేర్

కంటి పరీక్షల కొరకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తొందరగా కంటి పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారి రాహుల్ చౌహాన్ అన్నారు. మండలంలోని ఖానాపూర్ కె గ్రామంలో కొనసాగుతున్న రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సందర్శించి.. అయ్యార్ మిషన్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం క్యాంపు మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అన్ని మిషన్లు టాప్స్ సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్ట్రార్లను ట్యాబ్ వన్ ఎంట్రీని టాప్ టు అద్దాల పంపిణీ ఎంట్రీని పరిశీలించి కరెక్టుగా ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలన్నారు. క్యాంపు మెడికల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్, సిహెచ్ఓ ఏక్నాతం మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం ఎంపీహెచ్ఏ మెయిల్ కంటి వెలుగు డివిజన్ ఇంచార్జ్ జట్ల భాస్కర్, ఆప్త మార్టిస్ట్ డిఈఓ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పవర్ డి.జె అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండల పరిధిలోని కీర్తిశేషులు కిష్టారెడ్డి గృహంలో సోమవారం పవర్ డి.జె అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలండర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సంజీవ రెడ్డిని అసోసియేషన్ తరపున శాలువాతో సత్కరించారు. పవర్ డి.జె అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

26 నుచి పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ- కొండాపూర్

మండలంలోని తొగర్‌పల్లి గ్రామంలో ఈనెల 26 నుచి 28వ వరకు శ్రీశ్రీశ్రీ సప్తముఖి పోచమ్మదేవి ఆలయ 8వ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్త గౌండ్ల ప్రసాద్‌గౌడ్ తెలిపారు. 26వ తేదీ గురువారం మంగళవాద్యవేద స్వస్తి శాంతి పాఠములతో ప్రారంభం అవుతుందన్నారు. భక్తులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గౌండ్ల ప్రసాద్ గౌడ్ కార్య నిర్వాహకులు, ఆలయ ధర్మకర్త కోరారు.

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డిలతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికారులు తమ శాఖకు వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్‌లో లేకుం డా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. తమ పరిధిలో పరిష్కరించగలిగినదైతే పరిష్కరించాలని లేనట్లయితే, వారికి పరిష్కారం కాకపోవడానికి గల కారణాన్ని వివరి ంచాలన్నారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 55 దరఖా స్తులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి 30, ఇతర శాఖలకు చెందినవి 25 వచ్చాయన్నారు. భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, పింఛన్లు,తదితర సమస్యలపై అర్జీలు అందాయన్నారు. జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ తదితరులు పాల్గొన్నారు.

25న జాతీయ ఓటర్ దినాన్ని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ జహీరాబాద్



రేపు(బుధవారం) జరిగే జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆర్డీవో రమేష్ బాబు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. రేపు ఉదయం 11 గంటల నుంచి స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో రంగోలి కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 1:00 నుంచి అతిథి గృహం నుండి ఓటు యొక్క విలువను తెలుపుతూ స్థానిక డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహిస్తారన్నారు. అనంతరం నూతనంగా ఓటు హక్కును కలిగిన యువకులకు సన్మానం, రంగోలిలో విజేతలుగా నిలిచిన వారికి సన్మానం ఉంటుందన్నారు. ఇందుకు స్థానిక డిగ్రీ కళాశాలల నిర్వాహకులు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ఓటు విలువలు తెలి యజేస్తూ 18ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటరు నమోదు చేసుకోవాల్సిందిగా కళాశాలల నిర్వాహకులు బాధ్యత వహించాలన్నారు. తహసీల్దార్ స్వామి, వివిధ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నిర్వాహకులు సిద్ధన్న, డాక్టర్ హరికుమార్, సురేందర్ రెడ్డి ,మహమ్మద్ గౌస్, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని కవెల్లి, చింతల్‌ఘాట్, కొత్తూర్ డి, వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, బిలాల్‌పూర్ గ్రామాల్లో రూ.1.40 కోట్ల ఎస్‌డీఎఫ్, రూ.25 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సోమవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతీ పల్లెను అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని తీసుకువ చ్చారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బంటు రామకృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కే నర్సింహులు, పీఏసీఎస్ చైర్మెన్ స్రవంతి అరవింద్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ రామకృష్ణ రెడ్డీ, సర్పంచులు శాంతమ్మ మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, రమేష్, సంగారెడ్డి, రవికిరణ్, కృష్ణ, రచయ్యా, సిద్దయ్య స్వామీ, జవీద్, పులమ్మా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- కనీస మద్దతు ధర రూ.12 వేలు చెల్లించాలి
- జోగిపేటలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని, క్వింటాకు మద్దతు ధర రూ.12 వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) ఆందోల్ మండల కార్యదర్శి డి.విద్యాసాగర్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పత్తి రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వెంకటేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. పత్తి రైతులను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలు పడడంతో దిగుబడులు తగ్గాయని, దీంతో రైతులు ఎంతో నష్టపోయారన్నారు. దీనికి తోడు కాసింత మిగిలిన పత్తికి కూడా మద్దతు ధర లభించకపోవడంతో పత్తి రైతులు ఆగమవుతున్నారన్నారు. తక్షణమే పత్తి ధరలను పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఫర్టిలైజర్ పెస్ట్ సీడ్ ధరలు అమాంతం పెరిగిపోయాయని, పెట్టుబడి ఖర్చులు పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల సీపీఐ(ఎం) పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు నరేందర్, భూమయ్య, రాములు, పోచయ్య, బాలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులను రద్దు చేయాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెంచిన ఇంటి పన్నుల వల్ల సాధారణ, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. లక్షలు వెచ్చించి ఇంటి అనుమతులు పొంది నిర్మాణం చేసుకున్న తర్వాత వేలల్లో పన్నులు వేస్తుండడంతో సాధారణ వేతన జీవులు కట్టలేని పరిస్థితి ఉందన్నారు. ఇంటి అనుమతుల రూపంలో పన్నుల రూపంలో ఇంత భారీ మొత్తంలో పన్నులు వేస్తుండడంతో.. ఉన్న ఇల్లు అమ్ముకొని పన్నులు కట్టే పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన చెందారు. ప్రభుత్వం వెంటనే పెంచిన ఇంటి పన్నులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. పార్టీ ఏరియా కమిటీ సభ్యులు జార్జ్, నాయకులు వీరస్వామి, జగన్ మూర్తి పాల్గొన్నారు.

(చిరు)బంగారు ధాన్యాల పండుగ

నవతెలంగాణ జహీరాబాద్



గత 23ఏండ్లుగా డీడీఏ సంస్థ వారు నిర్వహిస్తున్న పాత పంటల జాతరనేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని వ్యవసాయ శాఖ ఏడి బిక్షపతి, ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ విజయలక్ష్మి ,మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన 23వ పాత పంటల జాతరకు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. నేడు చిరుధాన్యాలు బంగారు దాన్యాలుగా మారిపోయాయన్నారు. వీటిని పండించే రైతులను వెతుక్కుంటూ వినియోగదారులు వస్తున్నారన్నారు. అందుచేతనే యునెస్కో ఈ సంవతరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించిందన్నారు. ఎంతో ముందు చూపు ఉన్న డీడీఎస్ డైరెక్టర్ పివి సతీష్.. గ్రామీణ ప్రాంతంలో నిరక్షరాస్యులైన మహిళా రైతులకు చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలుపుతూ గత 23 ఏండ్లుగా వాటిని సాగు చేసి విత్తనాలను నిలువ చేసి మార్కెటింగ్ చేయిస్తుండడం హర్షించదగ్గ విషయమన్నారు. శాస్త్రవేత్తలు నాలుగు గోడల మధ్య కొన్ని విషయాలను మాత్రమే కనుక్కోగలుగుతారు మట్టిలో దాగిన మాణిక్యం లాంటి ఈ గ్రామీణ మహిళలు చిరు తృణధాన్యాలకు శాస్త్రవేత్తలు వీరేనన్నారు. వివిధ దేశాల్లోని వ్యవసాయ పరిజ్ఞాన కళాశాల్లో తృణధాన్యాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. వాటిని నిల్వ చేసుకోవడం, విత్తన మార్పిడి విధానం, ఆర్థిక లావాదేవీలు లాంటి అంశాలపై ఈ మహిళలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయా దేశాలకు సంబంధించిన శాస్త్రవేత్తలు సైతం కొనియా డాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చిరుధాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నతో సమానంగా గుర్తింపునిచ్చి మద్దతు ధరలు కల్పించాలని మహిళా రైతు జమ్మి భాయి విజ్ఞప్తి చేశారు. డిడిఎస్ డైరెక్టర్ పివి సతీష్ మాట్లాడుతూ.. గ్రామీణ శాస్త్రవేత్తల్లో ఉన్న పరిజ్ఞానాన్ని వెలికితీయడమే లక్ష్యంగా తమ జాతర కొనసాగుతుందన్నారు. రసాయన ఎరువులను వాడకుండా సేంద్రియ ఎరువులతో చిరుధాన్యాలను పండించడం ఎలాగో తమ గ్రామీణ మహిళలు పాత పంటల జాతరలో చర్చించి నిర్ణయం తీసుకొని అధిక ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అసలం ఫారుఖీ, అధ్యాపకులు, విద్యార్థులు జాతర బృందం సభ్యులు మాణిక్యం, రోజమ్మ, వినయ్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిరుధాన్యాల ఊరేగింపు బండ్లు ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- లక్డారంలో రూ.4.22 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ అభివృద్ధే ధ్యేయంగా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామంలో సోమవారం రూ.4 కోట్ల 22 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన నూతన గ్రామపంచాయతీ భవనం, కమ్యూనిటీ హాల్ భవనం, ప్రాథమిక పాఠశాల భవనం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదులు, బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తద నంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హాయంలో గ్రామీణ ప్రాంతాలు తీవ్ర నిర్లక్ష్యానికి, గురయ్యా యన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం.. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతి నెల గ్రామపంచాయతీలకు నిధులు అందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమలు, కార్పోరేట్ సంస్థలు అందించే సిఎస్ఆర్ నిధులను గ్రామాల అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కోరగా.. వెంటనే పది హైమాస్ట్ లైట్లను మంజూరు చేశారు. అదేవిధంగా గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, సర్పంచ్ సువర్ణ మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పాండు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కార్మిక కర్షక సంఘర్ష్ ర్యాలీ'ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఢీల్లీలో చేపట్టనున్న 'కార్మిక కర్షక సంఘర్ష్ ర్యాలీ'ని జయప్రదం చేయాలని సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సీఐటీయూ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా ఆయన శాండ్విక్ పరిశ్రమకు సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయనకు కార్మికులు అభినందనలు తెలిపారు. అనంతరం రాములు మాట్లాడుతూ.. జనవరి 18 నుంచి 22వ తేదీ వరకు 5 రోజులపాటు బెంగుళూరులో జరిగిన సీఐటీయూ 17వ జాతీయ మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రపంచ కార్మికవర్గం ముందు ఉన్న సవాళ్లు మరియు అనేక అంశాలపై చర్చ జరిగిందన్నారు. వివిధ కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మహాసభలకు సౌహార్ద సందేశమిస్తూ దేశవ్యాప్త కార్మికవర్గ ఐక్యతకు సీఐటీయూ చేస్తున్న కృషిని కొనియాడారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఢీల్లీలో నిర్వహిస్తున్న కార్మిక, కర్షక మహా ప్రదర్శనకు రాష్ట్ర నలుమూలల నుండి భారీగా తరలి వెళ్లి మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శాండ్విక్ యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం

నవతెలంగాణ-అమీన్‌పూర్



సుల్తాన్‌పూర్‌లోని 381 సర్వేనెంబర్‌లో పట్టాలు పొందిన వారికి స్థలాలు దక్కేవరకు సీపీఐ(ఎం) అండగా ఉంటూ పోరాడుతుందని పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి అన్నారు. 381 సర్వేనెంబర్‌లో పేదలు వేసుకున్న గుడిసెలను సోమవారం సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల సర్టిఫికెట్ల ఆధారంగా వారికి పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని.. ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఇండ్లకోసం పట్టాలిచ్చిన వారికి పొజిషన్ ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సుల్తాన్‌పూర్‌లో పట్టాలు పొందిన వారికి పొజిషన్ చూయి ంచాలన్నారు. సుల్తాన్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవదానం మాట్లాడుతూ.. పేదలకు భూ పంపిణీ చేసే వరకు అండగా నిలబడతామన్నారు. మరోపక్క ఈ స్థలంలో పట్టాలు పొందిన వారు ముగ్గుపోసి గుడిసెలు వేసుకున్నారు. లబ్ధిదారులు యాదయ్య, అంజనేయులు, మోసిన్, శాంతమ్మ లక్ష్మీ, అనురాధ, సంపూర్ణ, పుష్ప పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో ప్రయాణిద్దాం





నవతెలంగాణ-సంగారెడ్డి

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ నగర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ.. ఆజాద్ హింద్ స్థాపకుడు, భారత స్వాతంత్ర సమరవీరుల్లో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంలో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంలో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత నేతాజీ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అఖిల్, సంతు, జానీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి, పరాక్రమ దివాస్ సందర్భంగా ఏబీవీపీ మఖ్తల్ నారాయణఖేడ్ శాఖ ఆధ్వర్యంలో దాదాపు 1200 మంది విద్యార్థులతో జాతీయ పతాకాన్ని పట్టుకుని జాతీయ రహదారి నుండి మఖ్తల్ పురవీధుల గుండా రాజీవ్ చౌక్ మీదుగా స్వామి బస్వవేశ్వర చౌరస్తా వరకు భారీ ర్యాలీని చేపట్టారు. అనంతరం బసవేస్వరా చౌరస్తాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఏబీవీపీ శివాజీ జోనల్ ఇంచార్జ్ అమూల రావు మాట్లాడుతూ.. భరతమాత దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయడం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను నెలకొల్పి దేశ స్వేచ్ఛకోసం నేతాజీ ప్రాణత్యాగం చేసారని కొనియా డారు. హాస్టల్ కన్వీనర్ అనిల్, రాజు,శివ,సి హెచ్ రాజు, స్వరాజ్, విగ్నేష్, శంకర్, నాగరాజు, అశోక్, శ్రీనివాస్, గణేష్, శివసాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో వడ్డి



- ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

నవతెలంగాణ-న్యాల్‌కల్



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలన్నీ ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయని ప్రజాప్రతినిధులు చెబుతున్నప్పటికీ.. కొన్ని గ్రామాలు మాత్రం నేటికీ సమస్యల వలయంలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. న్యాల్కల్ మండలంలోని వడ్డి గ్రామ పరిస్థితే ఇందుకు నిదర్శనం.

వడ్డి గ్రామంలో 2042 మంది ఓటర్లు ఉన్నారు. అయితే గ్రామంలో మాత్రం అభివృద్ధి పనులు అస్సలు జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీసీరోడ్లు, డ్రయినేజీ కాలువలు సరిగ్గా లేకపోవడంతో మురుగునీరు మొత్తం రోడ్లపైకి చేరుతున్నదని ఆరోపిస్తున్నారు. దీంతో ఈగలు, దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పల్లెలకు రోడ్లు మంజూరు చేయగా.. వడ్డి గ్రామానికీ బీటీ రోడ్డు మంజూరైందని చెబుతున్నప్పటికీ పనులు మాత్రం జరగట్లేదని మండిపడుతున్నారు. రోడ్లు సరిగ్గా లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామన్నారు. వాహనాలు తొందరగా దెబ్బతినడమే కాకుండా.. తమకు కూడా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వం స్పందించి.. వడ్డి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎంపీపీ, జెడ్పీటీసీ



నవతెలంగాణ-చేగుంట

తడి చెత్త, పొడి చెత్త లేని గ్రామ రహితంగా గ్రామాలను తీర్చిదిద్దుకోవాలని ప్రతి సర్పంచ్, ఎంపీటీసీలు భాగస్వాములు కావాలని చేగుంట మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఉమ్మడి చేగుంట మండలం నడిమి తండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం స్థానిక సర్పంచ్ హలవత్ స్వాతి శ్రీనివాస్ లతో కలిసి రూ, 20 లక్షల సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాలలో తడి చెత్త పొడి చెత్త లేకుండా చేసుకోవాలని, ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హెూలీయ నాయక్, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి




నవతెలంగాణ-వెల్దుర్తి

సబ్బండ వర్గాల ఆదుకోవడం కోసం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఎంతో తోడ్పాటు అందిస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జెడ్పీటీసీ రమేష్ గౌడ్, ఆర్డిఓ శాంప్రకాష్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసిల్దార్ సురేష్‌లతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 31 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారుసబ్బండ వర్గాల వారిని ఆదుకోవడం కోసం సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఆసరా పింఛన్, వికలాంగుల పెన్షన్ రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచి అమృత భాగ్యలక్ష్మి, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అమెరికాలో సాయిచరణ్‌పై కాల్పులు

నవతెలంగాణ-సంగారెడ్డి : అమెరికాలో ఓ విద్యార్థిపై కాల్పులు జరిగాయి. సంగారెడ్డికి చెందిన సాయిచరణ్ అమెరికాలోని సికాగోనగరంలో చదువుకుంటున్నాడు. సోమవారం నల్లజాతీయులు జరిపిన కాల్పుల్లో సాయిచరణకు బులెట్ గాయమైంది. సాయిచరణ్ గవర్నర్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్నాడు. కాల్పుల సంఘటనలో గాయపడిన సాయిచరణ్‌కు స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కాల్పుల విషయాన్ని సాయిచరణ్ తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం అందజేత




జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్

నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గండ భైరుండా లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ తన వంతు సాయంగా రూ.50వేల విరాళాన్ని గ్రామ సర్పంచ్ అశోక్, ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ కృష్ణ, లింగాపూర్ మాజీ సర్పంచ్ కిషన్, ,పిల్లుట్ల మాజీ వార్డు మెంబర్ బండారి నాగేష్ ,నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, నర్సింలు, శంకర్, సతీష్, శ్రీశైలం, నాగరాజు, మహేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

సెర్ప్ కార్యక్రమాలపై సమీక్ష

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం వివిధ సెర్ప్ కార్యక్రమాలను సమీక్షించారు, చర్చించారు. మాస నివేదికల ద్వారా గ్రామ సంఘాల పనితీరు, సంఘాలు. పంచ సూత్రాలు పాటిస్తూ, సంఘాలు గ్రామ సంఘాలు "ఏ' గ్రేడ్ లో ఉండటంపై, గ్రామ సంఘాల మండల మహిళా సమాఖ్య ఆదాయ వ్యయ వివరాలు జమ చెల్లింపులపై సమీక్షించారు. మండలంలోని నార్లాపూర్, కల్వకుంట, రాంపూర్,నస్కల్, చల్మెడ, నందిగామ, నిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు గుర్తించబడిన మహిళా సంఘం సభ్యురాలు ద్వారా సాయంత్రం పూట అందిస్తున్న అల్పాహారం కార్యక్రమం తీరు గురుంచి చర్చించారు. ఆర్థిక. విషయాలే కాకుండా సామాజిక అంశాలైన బాల కార్మికులు, బాల్య వివాహాలు లేకుండా ఉండటం గురుంచి, ఆరోగ్య పౌష్టికహారం, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల. పరిశుభ్రత,గ్రామ పరిశుభ్రతపై చర్చించారు. ఈ సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి స్వప్న, కోశాధికారి రేవతి, మండల ఏపీఎం వెంకటస్వామి,సిబిఓ ఆడిటర్ నాగరాజు,సిసి స్వరూప, అకౌంటెంట్ కమ్ ఆపరేటర్ స్వామి, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చనలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. బ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదుట కుంకుమార్చలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మన్ గుప్తా మాట్లాడుతూ అహింసా మార్గమే మానవాళికి శ్రేయస్కరమని, ప్రాణం కన్నా మానమే మిన్న అని ఆత్మార్పణ చేసి చరిత్రలో తొలిత్యాగశీలిగా ఆర్యవైశ్యుల ఇలవేలు వాసవి కన్యకాపరమేశ్వరీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొడ్డ ప్రకాశం, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దాదిగారి గంగాధర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రవిందర్, అనిల్, సిద్ధు, నర్సింహులు, ప్రభులు, తదితరులున్నారు.

దేశంలోనే తెలంగాణ కంటి వెలుగు అద్భుతం


నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమం ఓ అద్భుతమని అంధత్వా న్ని పారద్రోలి వెలుగును నింపడానికి సీఎం కేసీఆర్ మంచి సంకల్పంతో కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో సబ్ సెంటర్లో, మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడా రు తెలంగాణ ప్రజల అంధత్వాన్ని నివారించడానికి అన్ని రకాల ప్రయత్నాలకు తోడ్పాటు అందుతుందన్నారు నాణ్యమైన కళ్ళద్దాలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చిన లబ్ధిదారులకు కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ రమేష్ గౌడ్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మాజీ మార్కెటింగ్ వైట్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, సర్పంచి భాగ్యలక్ష్మి ఆంజనేయులు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, డాక్టర్ శిరీష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు


బాగాలాముఖి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేటలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బాగాలాముఖి శక్తిపీఠంలో ప్రతిష్ఠించనున్న బాగలాముఖి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం ఫిబ్రవరి 8, 9, 10 తేదీలలో ఉన్నందున, సోమవారం శివంపేటలోని బాగలముఖి శక్తి పీఠం దేవాలయ ఆవరణలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాల వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే మదన్ రెడ్డి, శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాగలాముఖి ట్రస్ట్ చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ట్రస్ట్ సభ్యులు సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, నాయకులు సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

ఏఐయుడబ్ల్యూఈసీ నియోజకవర్గ కో ఆర్డీనేటర్‌గా నాగరాజు



నవతెలంగాణ-బెజ్జంకి

ఏఐయుడబ్ల్యూఈసీ(కేకేసీ) మానకోండూర్ నియోజకవర్గ కో ఆర్డీనేటర్‌గా మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన మెట్ట నాగారాజు నియమాకమయ్యారు. సోమవారం ఏఐయుడబ్ల్యూఈసీ(కేకేసీ) తెలంగాణ చైర్మన్ డీ.లక్ష్మన్ రాష్ట్రంలోని కో ఆర్డీనేటర్ల నియమాక జాబితా విడుదల చేశారు. ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన ఏఐయుడబ్ల్యూఈసీ(కేకేసీ) విభాగంలో మానకోండూర్ నియోజకవర్గ కో ఆర్డీనేటర్‌గా ఎన్నిక చేసిన రాష్ట్ర చైర్మన్ లక్ష్మన్, రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం, జిల్లా, నియోజకవర్గం, మండల నాయకులకు మెట్ట నాగారాజు కృతజ్ఞతలు తెలిపారు.

మతోన్మాద దాడులకు నిరసనగా స్వేచ్ఛ జేఏసీ నిరసన

నవతెలంగాణ-మెదక్ టౌన్



స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో టీచర్లు, అంబేద్కర్ వాదులు, భౌతిక వాదులు, ప్రజాస్వామ్యవాదులు, హేతువాదులపై మతోన్మాద మూక దాడులను ఖండిస్తూ మెదక్ కొత్త బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీచర్లు, అంబేద్కర్ వాదులు, భౌతిక వాదులు, ప్రజాస్వామ్యవాదులు, నాస్తికులు, హేతువాదులపై మతోన్మాద మూక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లాలో మల్లికార్జున్ అనే టీచర్‌పై ఆర్ఎస్ఎస్ నాయకులు దాడి చేయడం హేయమన్నారు. వికారాబాద్ జిల్లాలో దళితులపై, అంబేద్కర్ వాదులపై దాడులు చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎవరైనా చట్ట విరుద్ధంగా, చట్ట వ్యతిరేకంగా మాట్లాడిన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని చట్టాన్ని ఇతరులు చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడులు చేయడం సరైనది కాదన్నారు. ఇలాంటి ఘటనలు మునుముందు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షులు జగన్, సహాయ కార్యదర్శి అజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు దుర్గేష్, క్రాంతి, సురేష్, కిరణ్, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల హక్కుల సాధన కోసం పోరాడాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ-చేర్యాల



వ్యవసాయ కూలీల హక్కుల సాధన కోసం ఐక్యమై పోరాటాలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం వ్య.కా.స మండల కమిటీ సమావేశం మల్కని ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా శశిధర్ హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజలకు సరిపడా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో వ్యవసాయ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కరోనా మహమ్మారి విజృంభించిన కాలంలో సైతం ఆహార ధాన్యాల ఉత్పత్తిని ఏమాత్రం తగ్గనీయకుండా వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనునిత్యం శ్రమించిన వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం సరియైన గుర్తింపును ఇవ్వడం లేదన్నారు. హక్కులను కాలరాస్తూ ఏమాత్రం వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ కార్మికులు జనాభాలో సగభాగం ఉంటారని నిత్యం రెక్కాడి తేనే డొక్క నిండే పరిస్థితిలో ఉన్నారన్నారు. వీరికి ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు, ప్రభుత్వ రాయితీలు, ఉపాధి చూపకుండా గత ప్రభుత్వాలు తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆహార భద్రతా చట్టాన్ని తుంగలో తొక్కి, కనీస వేతనాలు అమలు చేయకుండా వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాన్ని రూపొందించకుండా కేంద్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. వ్యవసాయ కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,పెన్షన్లు, రేషన్ కార్డులను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వీటి సాధనకై తెలంగాణ వ్యవసాయ కార్మిక నిర్వహించే పోరాటాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో వ్య.కా.స జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో,మండల కార్యదర్శి గొరె శ్రీనివాస్ కమిటీ సభ్యులు గరినే పల్లి చంద్రం, సిగ్గుల నరసయ్య, మడికొండ అశోక్, గొలుసుల సురేష్ పాల్గొన్నారు.

తలపై పానతో కొట్టి అత్తను హతమార్చిన అల్లుడు

రక్తపు మడుగును నీళ్లతో కడిగేసి సాక్ష్యాలు లేకుండా చేయాలని యత్నం

నవతెలంగాణ-చిలిపిచేడ్

అల్లుడు అత్తను హతమార్చిన సంఘటన చిలిపిచేడ్ మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం ఎదురుగూడెం గ్రామానికి చెందిన అల్లాడ అనుసూజ (55), భర్త భోజిరెడ్డిలకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. కూతురు సరితను 14 సంవత్సరాల క్రితం చిలిపిచేడ్ మండలం ఫైజాబాద్ గ్రామానికి చెందిన అంతిరెడ్డిగారి బుచ్చిరెడ్డికి(38) ఇచ్చి పెళ్లి చేశారు. వీరికి ఒక కుమారుడు నందీశ్వర్ రెడ్డి (12) ఉన్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా పెళ్లి సమయంలో పెట్టిన బంగారం అల్లుడు బుచ్చిరెడ్డి అమ్ముకున్నందుకు కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవలు కారణంగా బుచ్చిరెడ్డి భార్య సరిత తల్లిగారి వద్దనే ఉంటున్నది. 6 నెలల క్రితం సరితను ఫైజాబాద్ అత్తగారి ఇంటికి పంపించారు. సరిత మళ్ళీ సంక్రాంతి పండుగ ఉన్నందున తన కొడుకును తీసుకుని జనవరి 12వ తేదిన తల్లిగారి ఇంటికి వెళ్ళింది. తిరిగి ఈ నెల 22వ తేదిన అనసూజ తన కూతురును, మనుమడిని తీసుకుని ఫైజాబాద్ గ్రామానికి వచ్చింది. రాత్రి భోజనం చేసి అందజా 10:00 గంటల సమయంలో అనుసూజకు, బుచ్చిరెడ్డికి మధ్య అమ్ముకున్న బంగారం విషయమై గొడవ జరగగా అనుసూజను పక్కగదిలోకి గుంజుకపోయి తోసేసినాడు. ఆమె తలకు బలమైన గాయం తగలగా పక్కనే ఉన్న ఇనుప "పాన"తో తలపైన కొట్టినాడు. క్రింద పడిన రక్తాన్ని నీళ్లతో కడిగేసి సాక్ష్యాలు లేకుండా చేశాడని పోలీసులు తెలిపారు. అనుసూజను రాత్రి 12:00 సమయంలో నర్సాపూర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు. మృతురాలు కొడుకు రాఘవరెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు బుచ్చిరెడ్డిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నర్సాపూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మదర్ తెలిపారు. సీఐ వెంట ఎస్సై మహమ్మద్ గౌస్, సిబ్బంది పాల్గొన్నారు..



పట్టాదారులకు స్థలాలతో పాటు ఇండ్లు కట్టించి ఇవ్వాలి

- సీపీఐ(ఎం) కొమరవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్

నవతెలంగాణ-కొండపాక



ఐనాపూర్ గ్రామంలో 1999 లో సర్వే నెం 213 ఎ లో ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం రెండు ఎకరాల ఇరవై గుంటల భూమిని ప్లాట్లు చేసి పట్టాలు ఇచ్చిన పేదల భూములను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ అయినాపూర్ గ్రామంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా పేదలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చిన దానిని పట్టా చేసుకొని పేదల భూములు లాక్కుంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే అక్రమంగా ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ధరణిలో చేసుకున్న పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్థలం ఉన్న నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారని, ఈ స్థలాల్లో ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడే కృష్టారెడ్డి, సర్పంచ్ తాడూరి రవీందర్, నాయకులు తేలు ఇస్తారి, ఉల్లంపల్లి సాయిలు, వేములవాడ ప్రమీల ఉల్లంపెల్లి నరసవ్వ, ఏం సత్యవ్వ, పి సునీత, లక్ష్మి, నరసవ, నాగవ, విజయలక్ష్మి, నూర్ బి, యాదవ్వ, నవిత, కళావతి, చంద్రభూషణం, రాములు, భూమయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం సవ్యంగా జరిగేలా చూడాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్


నవతెలంగాణ-తొగుట



ప్రతి రోజు కంటి వెలుగు కార్యక్రమం సవ్యంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు 2 శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి రోజు శిబిరంలో ఎంత మందికి టెస్టులు చేస్తున్నారు, ఆన్‌లైన్ ఎలా అవుతుంది, ప్రజలను శిబిరానికి తీసుకు వస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐకెపి ఏపీఎం, సిబ్బంది, అంగన్ వాడి టీచర్లకు ప్రతి రోజు శిబిరానికి వస్తున్న వారి వివరాలు లీస్టు తయారు చేయాలని ఆదేశించారు. ఐకెపి, అంగన్వాడీ సిబ్బంది సాయంత్రం వరకు లీస్టు పూర్తి చేసి కలెక్టర్ ఆఫీసుకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ కాశీనాథ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ రాధకిషన్, ఎంపీడీ వో శ్రీధర్, ఏపీఎం మగ్దుం అలీ, ఎంపీఓ, సర్పంచ్ పి.కొండల్ రెడ్డి, ఎంపీటీసీ సూతరి లలిత రమేష్,హెల్త్ సూపర్‌వైజర్ స్వామి, శ్యామల, ఆర్ఐ అశోక్ రాజ్, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఏఎన్ఎం లు రజిని అనురాధ, అంగన్వాడీ టీచర్లు అనిత, మాధ వి,ఆశా కార్య కర్తల స్వేచ్చా, కవిత, గ్రామ ప్రజలు ఉన్నారు.

ఆంజనేయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం చాప నాయక్ తండాలో శ్రీ లక్ష్మీ గణపతి సహిత పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. రఘు శర్మ, అనిల్ శర్మ అయ్యగార్ల ఆధ్వర్యంలో స్వామివారికి గణపతి పూజ, పుణ్యాహావాసం, దివ్యమైనటువంటి నవగ్రహ యోగిని క్షేత్రపాలక తాపనములు, మూల మంత్ర హెూమం, జలదివాసం, ధాన్యాధివాసము, మొదలైనటువంటి కార్యక్రమాలను బ్రాహ్మణోత్తముల సమక్షంలో నిర్వహించారు. ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే తానే స్వయంగా హనుమన్ చాలీసా చదివి గ్రామస్థులందరిని ఉత్తేజ పరిచారు. పంచముఖ ఆంజనేయ స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టాలను ఆపదలను ఆంజనేయస్వామి తొలగిస్తారని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేసిన గ్రామ సర్పంచ్‌ను, దాతలను, ప్రజలందరిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ అభినందించారు. ఆంజనేయ స్వామినే కాకుండా గణపతిని, లక్ష్మిని, శివుడిని కూడా ప్రతిష్ఠించడం గొప్ప విషయమన్నారు. ఆంజనేయ స్వామి అనుగ్రహంతో చాప నాయక్ తండాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ అభివృద్ధి చెంది ప్రజలందరూ సంతోషంగా, సుభిక్షంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

గుండె జబ్బు ఉన్న వ్యక్తికి ముక్కు శస్త్ర చికిత్స

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సుమారు 70 శాతం గుండె పాడైపోయి ఏ ఆపరేషన్ కూడా సహకరించని వ్యక్తికి సిద్దిపేట మెడికల్ రీచ్ హాస్పిటల్ బృందం శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాలు నిలబెట్టారు. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట అర్బన్ మండలం వెల్గటూరు గ్రామానికి చెందిన కనకరాజు అనే వ్యక్తికి ముక్కులో దుర్మాంసం పెరిగి ఎక్కడికి వెళ్లినా ఆపరేషన్ తిరస్కరించారు. హైదరాబాదులో కూడా పలు హాస్పటల్ సందర్శించినప్పటికీ 70 శాతం గుండె పాడైపోయిందని శాస్త్ర చికిత్స చేయలేమని చెప్పడంతో గత్యంతరం లేక సిద్దిపేటలోని మెడికే రిచ్ హాస్పిటల్ బృందాన్ని సంప్రదించారు. దీంతో హాస్పిటల్ బృందం సభ్యులు డాక్టర్ ఆనంద్ రాజ్, డాక్టర్ దామోదర్ డాక్టర్ రమ్య ఇఎన్టి శాస్త్ర నిపుణులు రవికాంత్ రోగిని పరిశీలించి శాస్త్ర చికిత్స చేయడానికి ముందుకు వచ్చారు. రెండు రోజుల క్రితం హాస్పిటల్లోనే శస్త్ర చికిత్స నిర్వహించి ముక్కులోని దుర్మాంసాన్ని తొలగించివేశారు. రోగి ఎటువంటి ఇబ్బంది లేకుండా కోల్కొని సోమవారం డిశ్చార్జ్ ఇంటికి వెళ్లినట్లు హాస్పిటల్ బృందం తెలిపారు. ఎక్కడ కూడా శాస్త్ర చికిత్స నిర్వహించకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమకు దిక్కు లేకుండా పోయిందని మెడికేరిచ్ హాస్పిటల్ బృందం తమ భర్త ప్రాణాలు కాపాడినందుకు కుటుంబ సభ్యులు హాస్పిటల్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

కంటి వెలుగు ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ- కొల్చారం



తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత నిరుపేదలకు కంటి సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వైమాందాపూర్, వెంకటాపూర్ గ్రామాలలో కంటి వెలుగు వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాల పంపిణీ తక్షణమే చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, సర్పంచ్ పేరోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజా గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, రాంపూర్ సర్పంచ్ రామ్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో విజయనిర్మల, డీపీఓ సాయిబాబా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు, టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

- ప్రపంచ దేశాలకు భారత్ దిక్సూచి
- కేంద్ర మత్స్య శాఖ మంత్రి పరుషోత్తం రూపాల



నవతెలంగాణ-నర్సాపూర్

బీజేపీ ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కేంద్ర మత్స్య శాఖ మంత్రి పరుషోత్తం రూపాల అన్నారు, సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చిత్తుకుంట గ్రామ సమీపంలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం స్థాయి వివిధ కుల సంఘాల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరుషోత్తం రూపాల పాల్గొని వివిధ కుల సంఘాలతో మాట్లాడిన అనంతరం ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎంతో అభివృద్ధిని సాధించిందని గుర్తు చేశారు, అయోధ్య నిర్మాణం 370 ఆర్టికల్ కాశీలో సమస్యల పరిష్కారం వంటి ఎన్నో సమస్యలు పరిష్కరించారని అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండవసారి అధికారంలోకి వచ్చాక కరోనా విపత్తు సంభవించగా దానిని అరికట్టడంలో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. భారత దేశ ప్రజలకు ఎటువంటి ప్రాణహాని కలగకుండా ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దక్కిందన్నారు, అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పే మాటలు అన్నీ అబద్ధాలేనన్నారు, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారన్నారు నర్సాపూర్ నియోజకవర్గపై కాషా య జెండా ఎగరవేయడంతో పాటు రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నర్సాపూర్ నియోజకవర్గ పాలక్ కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి గంగిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, సీనియర్ నాయకులు రామ్ చందర్ రావు, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ గౌడ్,, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్ ,రాజేందర్, సురేష్, బిజెపి మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్ ,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి



నవతెలంగాణ-కోహెడ

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 23ను దేశ్ ప్రేమి దివాస్‌గా ప్రకటించి సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేకమంది జాతీయ నేతల జయంతులు వర్ధంతిలు అధికారికంగా నిర్వహిస్తున్నా నేతాజీ జయంతిని నిర్వహించకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ బి నాయకులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్, అంబెద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు మంద మల్లేష్, వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, చేరాల మనోహర్, వేముల శ్రీనివాస్, శంకర్, సంపత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామాన్ని పరిశీలించిన డీపీఓ

నవతెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలో నిర్మించిన వైకుంఠదామాన్ని సిద్దిపేట జిల్లా డీపీఓ దేవకివసుదేవకిదేవి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైకుంఠధామంలో మురుగునీరు అంతా చేరి బురద గుంటగ మారడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వైకుంఠధామంలో ఇంకుడు గుంతలు నిర్మించాలని పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఆమె వెంట ఎంపిఓ కాజా మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు



పొదుపు చేయడం అలవర్చుకోవాలి



- మృతుని కుటుంబానికి నగదు పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు

సంపాదించిన కొంతలో పొదుపు చేయడం అలవర్చుకోవాలని రాజగోపాల్ పేట పొదుపు సమితి అధ్యక్షుడు కడారి తిరుపతిరెడ్డి సూచించారు. నంగునూరు పురుషుల పొదుపు సంఘం సభ్యుడైన కీర్తి కనకయ్య ఇటీవలే మరణించాడు. మృతునికి పురుషుల పొదుపు సంఘం తరపున మంజూరైనటు సామూహిక నిధి భీమా క్లైం 25,000, అభయ నిధి విపత్సహాయం 10,000, పొదుపులు 21,126 మొత్తం 56,126 రూపాయలు నామినీ అయిన అతని కుమారుడు కీర్తి శ్రీధర్‌కు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు రాజపేట గోపాల్, పాలకవర్గ సభ్యులు, గణకుడు పాల్గొన్నారు.

టీఎస్ యుఈఈయు 2023 డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొగుట



టీఎస్‌యుఈఈయు డైరీ, క్యాలండర్ ఆవిష్కరించారు. సోమవారం సీఐటీయూ అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ - 2023 డైరీ, క్యాలెండర్ గజ్వేల్ డిఈ భాను ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈజగదీష్, జెఏఓ జమీల్,టీఎస్ యుఈఈయు వర్కింగ్ ప్రెస్ డెంట్ సుధాకర్, అధ్యక్షుడు పర్శ రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రవి కుమార్ గౌడ్, కవిత, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కోశాధికారి యాదగిరి, డివిజన్ నాయ కులు చంద్రం, రాజేందర్ రెడ్డి, భూపతి రాజ్,యాద గిరి గౌడ్,కిషన్, జె.విట్టల్, వెంకటేష్, అమీర్, శ్రీకాంత్, చంద్రా రెడ్డి, నరవీందర్, బాల్ రాజు, జి.శ్రీనివాస్, రమేష్, అశ్విని తదితరులు ఉన్నారు.

దుబ్బాకలో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 16వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రంలో కంటి పరీక్షలు జరుగుతున్న తీరును సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సోమవారం పరిశీలించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకు ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే సరిపడా మందులు, గ్లాసెస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి, 16వ వార్డ్ కౌన్సిలర్ దేవుని లలిత చంద్రయ్య, డీఎంహెచ్ ఓ డా.కాశీనాథ్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఆదర్శలో ఖాళీ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

- ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-బెజ్జంకి



ఆదర్శ విద్యాలయంలో 6 నుంచి 10వ తరగతిలో మిగిలిన ఖాళీ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆదర్శ విద్యాలయ ప్రధానాచార్యులు హార్జీత్ కౌర్ సోమవారం తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వార ఫిబ్రవరి 15 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని హార్జీత్ కౌర్ తెలిపారు.

పాఠశాలకు టీవీ వితరణ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రానికి చెందిన యంశాని రవీందర్ స్థానిక బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలకు తన వంతు సహాయంగా టీవీ, డీవీడీని సోమవారం వితరణ చేశారు. పాఠశాలకు తనవంతు సహాయమందజేసిన రవీందర్ ను పాఠశాల భోధన సిబ్బంది అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ పావని, ఎస్ఎంసీ చైర్మన్ బోనగిరి లింగయ్య, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించిన డీపీఓ

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంతోపాటు లద్నూ ర్ గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సిద్ధిపేట జిల్లా డీపీఓ దేవకివ సుదేవకిదేవి సోమవారం పరిశీలించారు ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి తగుచూచనలు చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిందని ఆమె తెలిపారు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు అదేవిధంగా కంటి వెలుగు కేంద్రాలను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రామ్ గోపాల్ రెడ్డి, చేర్యాల సీడీపీఓ శారద వేరువేరుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాజా మొయినుద్దీన్, పంచాయితీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు

జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ దుబ్బాక రూరల్



నూతన అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లిలో వెలసిన శ్రీ కూడవెళ్లి రామలింగేశ్వర స్వామికి సోమవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి , స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం, ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఆలయ చైర్మన్ పూజారి చంద్రం, ఆలయ పూజారి సాకేత్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత మహిమ గల రామలింగేశ్వర స్వామిని మాండవ్య నదిలో పుణ్య స్నానాలు ఆచరించి, దర్శించుకుంటే అంతా మంచే జరుగుతుందని పురాతన చరిత్రలు, ఇక్కడి భక్తుల నమ్మకమన్నారు. అత్యంత ప్రాచీనమైన ఈ ఆలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలుస్తోందన్నారు. స్వామి వారిని దర్శించుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనంతల శ్రీనివాస్, గాంధారి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కొంగరి రవి, బొమ్మెర శ్రీధర్, కోనాపురం బాలు యాదవ్, మట్ట కిషన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కే యాదవ రెడ్డి, కటికే అశోక్, రమేష్ గౌడ్,మమ్ముగౌడ్, అంజా గౌడ్, గాజుల రమేష్, షేర్ పల్లి స్వామి, వేల్పుల యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌గా గ్రామపంచాయతీ భవనాలు

- పాములపర్తిలో గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ నేతృత్వంలో మోడల్ గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణమవుతున్నాయని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని పాములపర్తిలో ఈజీఎస్ నిధుల నుంచి రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డితో కలిసి భూమి పూజను చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెంది, రూపురేఖలు మారాయన్నారు. ప్రజా సంక్షేమమే ధేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ నర్సింలు, నాచారం ఆలయ చైర్మన్ హరి పంతులు, నాయకులు తాండ కనకయ్య, మేకల కనకయ్య,పిట్ల సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, రాములు,క్రాంతి కుమార్, మహేష్, కిష్టాగౌడ్, కర్ణాకర్, సుధాకర్,లక్ష్మన్, మహేష్, కాంట్రాక్టర్ కిషన్, తదితరులున్నారు.



పాఠశాలకు డిక్షనరీల పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం అక్కారం విద్యార్థులకు జిల్లా విద్యాధికారి రాజేందర్ సహకారంతో సోమవారం డిక్షనలను, నోట్ బుక్స్, పలకలను అందించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఇంకా కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పుష్పలత, స్వరూప రాణి, చిట్యాల నాగరాజు, తాళ్ల నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. సోమవారం దుబ్బాక మండలం ఆకారం, చిన్న నిజాంపేటలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను జిల్లా వైద్యాధికారి డా.కాశీనాథ్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 145 శిబిరాలకుగాను మొదటగా 35 గ్రామీణ ప్రాంతాల్లో,10 పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. అన్ని కేంద్రాల్లో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నడుస్తుందన్నారు. ఆకారంలో సర్పంచ్ నాగభూషణం, ఎంపీటీసీ లక్ష్మీనారా గౌడ్ ప్రత్యేక కృషితో 300కు పైగా కంటి పరీక్షలు అయ్యాయని అభినందించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్రవ్యాప్తంగా కంటి పరీక్షలు చేస్తూ వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో భాస్కర శర్మ, ఎంపీఓ నరేందర్ రెడ్డి, చిన్న నిజాంపేట సర్పంచ్ షేర్ల రచన, సీసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, ఎంపీటీసీ అంజమ్మ, మెడికల్ ఆఫీసర్,వైద్య సిబ్బంది,పలువురున్నారు.





నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : ప్రభుత్వం చేపట్టె రెండో విడత కంటి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కోరారు. నూతన అక్బరుపేట్ (దుబ్బాక) మండల పరిధిలోని చిన్న నిజాంపేట్ గ్రామంలో సోమవారం నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు కంటి పరీక్షలు ఎలా జరుగుతున్నాయని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కంటి వెలుగు కేంద్రంలో ఉన్న వృద్ధులతో ఆప్యాయంగా పలకరిస్తూ కలెక్టర్ అవ్వ అద్దాలు ఇచ్చారా, నీకు కళ్ళు సరిగా కనిపిస్తున్నాయా, ప్రతి నెల పెన్షన్ సరిగా వస్తుందా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశినాథ్, సర్పంచ్ షేర్ల రచన, పీసీఎస్ చైర్మన్ షేర్ల కైలాసం, ఎంపీడీవో



భాస్కర శర్మ, మెడికల్ ఆఫీసర్ తేజస్విని, ఎంపీఓ నరేందర్ రెడ్డి, తహసీల్దార్ వీరేష్, గ్రామ కార్యదర్శి, ఉన్నారు.

అకారం గ్రామంలో ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం సజావుగా సాగుతోందని, ప్రతి రోజు 140 మంది ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. మండలంలోని ఆకారం గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం తనిఖీ చేశారు. అనంతరం పలువురు వృద్ధులకు ఆయన దగ్గరుండి కంటి పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేసి దృష్టి లోపం ఉన్న వారికి తగిన ముందులు, ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా.కాశీ నాథ్, మెడికల్ ఆఫీసర్ హిమ బిందు, ఎంపీటీసీ పొలబోయిన లక్ష్మీ నారా గౌడ్, సర్పంచ్ కాస నాగభూషణం , ఎంపీడీవో భాస్కర శర్మ, జడ్పీటిసి, ఎంపీపీ తదితరులు ఉన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ 126 వ జయంతి

నవతెలంగాణ-గజ్వేల్



నేతాజీ సుభాష్ చంద్రబోస్ అందరికీ ఆదర్శప్రాయుడని యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశబోయిని నర్సింహులు అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో యువత ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. యువజన ప్రతినిధులు గుంటుకు శ్రీనివాస్, మంతురి నాగరాజు గౌడ్, వినోద్, శ్రీనివాస్, పుదరి నర్సింలు, నాయిని సందీప్, నాగభూషణం, రంగాచారి, రాజు, యువజన ప్రతినిధులతో కలిసి స్వామి వివేకానంద చౌక్ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

నవతెలంగాణ-గజ్వేల్

సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా వినూత్నంగా గజ్వేల్ పట్టణానికి చెందిన కళారత్న రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత రామకోటి రామరాజు కోడిగుడ్డు మీద సుభాష్ చంద్రబోస్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి తన దేశభక్తిని చాటుకున్నారు. సోమవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 4 సంవత్సరాల క్రితం 23 వేల నానాలతో 11 అడుగుల సుభాష్ చంద్రబోస్ చిత్రాన్ని చిత్రించానని, గత సంవత్సరం సబ్బుబిళ్ల మీద కూడా చిత్రించానని, ఈ సంవత్సరం అతి చిన్న సైజులో కోడిగుడ్డు మీద చిత్రించానని తెలిపారు. అస్తమించని సూర్యుడు, జయంతి తప్ప వర్ధంతి లేని వీరుడన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో, నంగునూరు ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నంగునూరులో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ చేసిన పోరాటపటిమని విద్యార్థులకు వివరించారు. ఆయనను స్పూర్తిగా తీసుకొని దేశ రక్షణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్



కంటి వెలుగును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, ఒకటో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బొగ్గుల చందు అన్నారు. సోమవారం వార్డులో ఇంటింటికి తిరుగుతూ కంటి సమస్యలు ఉన్నవారు వెంటనే పరీక్ష కేంద్రానికి వెళ్లాలని వారు సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మంగా పేదల కోసమే కంటి వెలుగు కార్యక్రమం చేపట్టినట్లు వారు చెప్పారు. ప్రతి వార్డులో వారం రోజులపాటు ఉంటుందని ఇందులో శనివారం, ఆదివారం కాకుండా మిగతా ఐదు రోజుల్లో కంటి పరీక్ష కేంద్రం అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఇంటిలో కంటి సమస్యలున్న పరీక్ష కేంద్రానికి వెళ్లి పరీక్షించుకోవాలన్నారు. ఈ అవకాశం మనకు కావాలనుకున్నప్పుడు ఉండదన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకోవాలంటే ఆర్థికంగా ఉండాలని ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకొని పేదల కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జాయింట్ కలెక్టర్ ముజామిల్ ఖాన్, తదితరులు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వారు చెప్పారు.

యువత దేశ సమగ్రత కోసం కృషి చేయాలి

- ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



యువత దేశ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, అటవీ శాఖ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గణేష్ పల్లి గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126 వ జయంతి సందర్భంగా, స్థానిక సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపిటీసీ గోలి నరేందర్‌తో కలసి సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం పనిచేయాలని కోరారు. భారతదేశ చరిత్రలో జయంతి తప్ప వర్ధంతి లేని మహావీరుడు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప మహానేత, శౌర్యం, ధైర్యం, సంఘటనా కుశలతతో, త్యాగం, బలిదానాలే అత్యుత్తమ ఆదర్శాలను ప్రపంచం ముందు ఉంచిన మహానాయకుడు నేతాజీ అన్నారు, ఈ కార్యక్రమంలో అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఉపసర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి వాణి నాయకులు కనకయ్య, నర్సింలు, రామరాజు, యాద వరెడ్డి, రాంరెడ్డి, మల్లేశం, సుధాకర్ ,తదితరులున్నారు.

ప్రధాని మోదీతోనే పుణ్యక్షేత్రాల అభివృద్ధి

- కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాల

నవతెలంగాణ-దుబ్బాక



ప్రధాని మోదీతోనే కేదారినాథ్, కాశీ విశ్వనాథ్, అయోధ్య వంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధి జరుగుతుందని తద్వారా ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటున్నారని కేంద్ర మత్స్య శాఖ మంత్రి పర్షోత్తం రూపాల పేర్కొన్నారు. సోమవారం దుబ్బాక పరిధిలోని అక్బర్‌పేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లిలో గల కూడవెల్లి శ్రీరామలింగే శ్వరాలయంలో ఎమ్మెల్యే రఘునందన్ రావుతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తెలంగాణలోని రెండు నదుల సంగమమైన కూడవెల్లి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం మహాభాగ్యమన్నారు. ప్రేమ, కరుణ, దయ అన్న సందేశాలు దేవస్థానాల దర్శనంతోనే లభిస్తున్నాయన్నారు. మోదీ ప్రధాని అయ్యాకే ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుల ద్వారా కూడవెల్లి శ్రీ రామలింగేశ్వర క్షేత్రం కేంద్ర ప్రభుత్వ పథకమైన 'ప్రసాద్' కు ఎంపికైందన్నారు. దీంతో ఈ క్షేత్రం మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు.

అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాజీ జెడ్పీటీసీ రామచంద్రం ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జగదేవపూర్ గ్రామానికి చెందిన బుద్ద చిన్న సత్యం ఎన్నిక కాగా ఆయనకు డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2023 నూతన సంవత్సర ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుద్ద చిన్న సత్యం మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు కట్టబెట్టిన రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులకు మండల ఆర్యవైశ్య శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధ జ్యోతి మహేందర్, సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా, నాచారం డైరెక్టర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అమరరాము, గ్రామకోఆప్షన్ సభ్యులు శ్రీనివాసరావు ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు కొండల్ కిరణ్, రామునివాస్, సత్యపాల్ బుద్ధరాము, రామకృష్ణ, అయిత రాములు, కృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సంపూర్ణ అందత్వ నిర్మూలనకోసం కంటి వెలుగు : ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో సంపూర్ణ అందత్వ నిర్మూలన కోసం సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బావానందపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు, ఉచితంగా అద్దాలు, మెడిసిన్స్ అందజేస్తారని, తీవ్రమైన వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ అందత్వ నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ అధికారి ముత్యం రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పుట్ట నాగరాజు, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, డాక్టర్ల బృందం శ్రీనివాస్, శశిశ్రీ, ఆశాజ్యోతి, నాయకులు కర్ణాకర్, నర్సింలు, తదితరులున్నారు.



మోడల్ మున్సిపాలిటీగా గజ్వేల్

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



మోడల్ మున్సిపాలిటీగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తీర్చిదిద్దుకుంటుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15, 18 వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారన్నారు. మున్సిపల్ అభివృద్ధికి తొలి దశలో రూ.23 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని మొత్తం ఇరవై వార్డులలో పనులు ప్రారంభం అవుతున్నాయన్నారు. మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఎన్ని కోట్ల నిధులైన మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ విద్యాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ రజిత గౌడ్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య, మార్కెట్ డైరెక్టర్ మతిన్, కొండపోచమ్మ డైరెక్టర్ గోలి సంతోష్, నాచారం డైరెక్టర్ సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు నర్సింగారావు, నవాజ్ మీరా, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





మల్లికార్జున్‌పై మూక దాడిని ఖండిస్తూ మానవహారం

నవతెలంగాణ-సిద్దిపేట

కోటగిరి టీచర్ మల్లికార్జున్‌పై బీజేపీ, వీహెచ్‌పీ మూకలు చేసిన దాడి సిగ్గు చేటని స్వేచ్ఛ జేఏసి నేతలు మండిపడ్డారు. మతోన్మాదుల దాడులను ఖండిస్తూ, సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసి నేతలు చొప్పరి రవి, అరవింద్, మంద పవన్, సత్తయ్య, ఎస్.వి.శ్రీకాంత్, ఎగొండ స్వామి మాట్లాడుతూ.. గణపతి చందా ఇవ్వనందుకు బీజేపీ, వీహెచ్.పి వారు అనుమతి లేకుండా పాఠశాలకు వెళ్లి, విధుల్లో ఉన్న టీచర్‌ను దౌర్జన్యంగా బయటకు లాక్కొచ్చారన్నారు. బలవంతంగా ఊరేగింపుగా తీసుకెళ్ళి, బొట్టు పెట్టి అవమానించారని.. ఇది అత్యంత హీనమైన చర్య అన్నారు. టీచర్ పైనే బీజేపీ కోటగిరి మండలాధ్యక్షుడు గాండ్ల శ్రీను తప్పుడు కేసులను పెట్టాడని, ఇది సిగ్గు చేటని మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలను సుమోటోగా తీసుకొని, నిందితులనుగుర్తించి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనుమతి ఇచ్చిన పాఠశాల హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయాలని, విద్యాసంస్థలలో మత సంస్థల ప్రమేయాన్ని నిషేదించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ వాదుల పై, నాస్తికుల పై జరిగిన దాడులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని అన్నారు. పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డిబీఎఫ్, ఐద్వా, ఏఐపీఎస్యు, కేవిపీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు శంకర్, ప్రశాంత్, నవీన, జనార్ధన్, విద్యానాథ్, మదు, ఎగొండ స్వామి, వేణు, కిషన్, ప్రజా సంఘాల నాయకులు సంతోష్, సంజీవ్, ప్రణయ్, ప్రశాంత్, రాజు, బాల కిషన్, శిరీష, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-మర్కుక్



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రేయోభిలాషి ట్రస్టు అధ్యక్షులు విష్ణు జగతి సహకారంతో, శ్రేయోభిలాషి మర్కుక్ ఇంచార్జి సాయిని మహేశ్ క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణ, స్నేహ స్వబావం,సేవ గుణం అలవర్చుకోవాలని సూచించారు. సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు, పద్మారెడ్డి, శ్రీనివాస్ రావు, రమణరావు, వెంకటేశ్వర్లు, విద్యాధర్ రెడ్డి, నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, పాములపర్తి కర్ణాకర్, పాపోల్ల రాజు, విద్యార్దులు, తదితరులున్నారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని ఏఐఎస్బి మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. అహింసా ఒక్కటే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరాటాలు కూడా ముఖ్యమని చంద్రబోసు భావించి ఆ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ మరియు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ అనే రాజకీయ వామ పక్ష పార్టీలను స్థాపించి, ఉద్యమమే ఊపిరిగా స్వాతంత్ర్యం కోసం పనిచేశాడన్నారు. విద్యార్థులందరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయా సాధనకై ఉద్యమించాలని వారు అన్నారు. మద్దూరు మండల నాయకులు సాయికిరన్ రెడ్డి, హరీష్, అజయ్, సుకేష్, సోను, తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకరూరల్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ ఆధ్వర్యంలో సోమవారం నూతన అక్బరుపేట్ మండల పరిధిలోని పోతరెడ్డిపేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ.. భారతజాతికి నేతాజీ వేకువ కిరణమని కొనియాడారు. స్వాతంత్ర్య సాధనే తన జీవిత ధ్యేయంగా తపించిన భరతమాత ముద్దు బిడ్డ అన్నారు. బోయిని పర్శరాములు, జూకంటి రాజిరెడ్డి, కాసాకృష్ణ, చెక్క స్వామి, మహిపాల్ యాదవ్, ఉడత పోశయ్య తదితరులున్నారు.

రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ కమిషనర్ జయరాం రెడ్డి వైద్యులకు సూచించారు. పటాన్‌చెరు పట్టణంలోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోమవారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్య బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. రాష్ట్ర వైద్య విధాన్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిని డిప్యూటీ కమిషనర్ జయరాం రెడ్డి బృందం తనిఖీ చేశారు. వారం రోజుల క్రితం గాయపడిన వ్యక్తికి వాచ్ మెన్ కుట్లు వేసిన నేపథ్యంలోవిచారణలో భాగంగా ఆసుపత్రిని సందర్శించారు.ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్, ఎమర్జెన్సీ వార్డు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో వసతులన్నీ బాగానే ఉన్నాయన్నారు. ఇటీవల వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి, నివేదికను కమిషనర్‌కు అందజేయనున్నట్లు చెప్పారు. ఎవరు తప్పు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సంగారెడ్డి జిల్లా కేంద్రం ఆసుపత్రికి పంపిస్తున్నారన్న ఆరోపణలపై విచారిస్తామని ఆయన పేర్కొన్నారు. వారితో పాటు ఆసుపత్రి సూపరిండెంట్ వసుంధర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



క్రికెట్ క్రీడాకారులకు షూ అందజేత

నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన నర్ర రాఘవరెడ్డి.. గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు సోమవారం షూలను అందజేశారు. గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి తన శక్తి వంచన లేకుండా సాయం అందిస్తానన్నారు. యువకులు, క్రీడాకారులు, హనుమాన్ నగర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నేతాజీ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం







నవతెలంగాణ-సంగారెడ్డి

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నేతాజీ నగర్‌లో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహనికి పులమాల వేసిన ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర సాధనలో అజాద్ హింద్ ఫౌజ్ సంస్థని స్థాపించి బ్రిటిష్ వారిపై పోరాటం చేయడానికి దేశ నలుములల వేలాది యువతకు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనేలా చేసిన మహనీయుడు అని అన్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్, పాండు రంగం సభ్యులు మల్లేశం, నేతాజీ నగర్ యువజన సంఘం నాయకులు కుమార్, నాగరాజు, సందీప్ బాబు పాల్గొన్నారు.

సంగారెడ్డిలోని నేతాజీ నగర్‌లో గల నేతాజీ విగ్రహం వద్ద సుభాష్ చంద్రబోస్ 126 జయంతి సందర్భంగా నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి అసెంబ్లీ ఇంచార్జ రాజేశ్వరరావు దేశ్పాండే పాల్గొని మాట్లాడారు. స్వతంత్రం కోసం నేతాజీ అజాద్ హింద్ పౌజ్ స్థాపించి బ్రిటి ష్ వారితో పోరాడాడని.. ఆయన సేవలు దేశం మర్చిపోలేదని గుర్తు చేశారు. పోచారం రాములు, శివ గుల నాగంరాజ్, నాగరాజ్, దోమల విజయకుమార్, సందీప్ కుమార్, శ్రీకాంత్ మైపాల్, రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని వడ్డి గ్రామ కూడలి వద్ద సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. యువకులు ఆనందీశ్వర్, విజయ్ యాదవ్, భీమన్న, సచిన్ తదితరులున్నారు.

రహదారి భద్రత పై అవగాహన

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా బొల్లారంలోని రానే డై క్యాస్ట్ (మద్రాస్) పరిశ్రమ ఆధ్వర్యంలో సోమవారం రహదారి భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బొల్లారం పాత మున్సిపల్ కార్యాలయం ముందున్న కూడలిలో రానే డై క్యాస్ట్ సిబ్బంది, పోలీసులు కలిసి వాహన దారులకు రోడ్డు భద్రత అవగాహనా చేపట్టారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం గురించి వివరించారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయా ణం చేయకూడదని, భద్రత నియమాలను పాటించా లన్నారు. సీట్ బెల్ట్ ధరించి, హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియ మాలను పాటించి ప్రయాణిస్తున్న వాహన దారులకు చాకో లెట్లు, రోడ్డు భద్రత నియమాలను తెలిపే కార్డులను అందిం చారు. ఈ కార్యక్రమంలో రానే డై క్యాస్ట్ పరిశ్రమ హెచ్ఆర్డి జనరల్ మేనేజర్ సిహెచ్ నాగేశ్వర్‌రావు, భద్రత అధికారి ఎ. చైతన్య కుమార్, సెక్యూరిటీ ఇంచార్జి వెంకట్ రమణ, యూ నియన్ జనరల్ సెక్రటరీ బి. మల్లారెడ్డి, ట్రైనింగ్ ఇంచార్జి విక్రమ్ కుమాం, బొల్లారం ఎస్ఐ వెంకట్‌రెడ్డి, హెడ్ కాన్‌స్టే బుల్ పోచయ్య, పరిశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధమవ్వాలి

నవతెలంగాణ-కొండాపూర్

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజురియంబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. విద్యారంగా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని విద్యా ర్థులకు పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ స్కాల ర్షిప్స్, ఫీజురియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధా నాన్ని రద్దు చేయాలన్నారు. యూనివర్సిటీలలో చదివే విద్యా ర్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఫెలోషిప్ ఇవ్వకుండా కేంద్రం కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. మరో పక్క ప్రభుత్వ యూనివర్సిటీలను తుంగలో తొక్కుతూ విదేశీ యూనివర్సి టీలను ఆహ్వానించడం అంటేనే విద్యను వ్యాపారీకరణ, కాషాయీకరణ చేయడం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడం కోసం విద్యా ర్థులందరూ ఉద్యమాలకు సిద్ధమవ్వాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు నాగరాణి, అర్చన, ఎస్ఎఫ్ఐ కొండాపూర్ మండల కమిటీ నాయకులు, సాయి, దివ్యశ్రీ, సంధ్య, అనుష, నిఖిత, మానస, తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

నవతెలంగాణ-తొగుట

సీఎం సహాయనిది నిరుపేదలకు వరంలాటిదని సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి ముదిరాజ్ అన్నారు. సోమవారం పెద్ద మసాన్‌పల్లి గ్రామనికి చెందిన మన్నే అంజయ్యకు సోమవారం సీఎం సహాయనిది ద్వారా మంజూరైన రూ.24,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి పేదలకు ఆర్థి కంగా సహకారం అందుతుందన్నారు. ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధి తులకు కొంత వరకే మేలు చేకూరు తుంద న్నారు. చెక్కు మంజూరు చేసిన ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వంట సహాయకురాలి నియామకానికి

దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక కేజీవీబీ విద్యాలయ వసతి గృహంలో వంట సహాయకురాలి నియామకానికి దరఖాస్తులు స్వీకరించి స్తున్నట్టు ఎంఈఓ పావని సోమవారంలో ఒక ప్రకటనలో తెలిపారు.7వ తరగతి ఉత్తీర్ణత,45 ఎళ్లలోపు వయస్సు అర్హతకలిగిన అభ్యర్థినిలు ఈ నెల 31వరకు తమ దరఖాస్తులను కేజీవీబీ యందు సమర్పించాలని ఎంఈఓ తెలిపారు.

నవతెలంగాణ

మండల ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పేట మండల ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు రాగి వనజ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల మహిళా సంఘం అధ్యక్షురాలుగా రాగం అర్చన, ప్రధాన కార్యదర్శిగా చకిలం విశాల, కోశాధికారిగా కన్నయ్యగారి లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

సింజంట ఆర్గనైజర్ పిల్లలకు టై బెల్టులు పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో సింజంట ఆర్గనైజర్ చౌడం శ్రీనివాస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛందంగా టై, బెల్టుల పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సిద్దిరాములు, మాట్లాడుతూ విద్యార్థులు,క్రమశిక్షణతో కలిగి విద్యను అభ్యసించాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుమలత, సింజెంట సభ్యులు బాబు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట మండల అభివృద్ధికి ఎమ్మెల్సీ నిధులు



నవతెలంగాణ-నిజాంపేట

ముఖ్యమంత్రి రాజకీ య కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నిధుల నుంచి సుమారు రూ.62.50 లక్షల ప్రొసీడింగ్ పత్రా లను జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరగింది. ఈ కార్యక్రమంలో చల్మెడ సర్పంచి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రమేష్ , నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి , టీఆర్ఎస్ నాయకులు , రామాయంపేట పిఏసిఎస్ మాజీ చైర్మన్ దేశెట్టి లింగం, నాగరాజు , నర్సింలు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ కుల సంఘాల చైర్మన్‌లు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-నంగునూరు

క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు కోరారు. సోమవారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో స్పోర్ట్స్‌డేను పురస్కరించుకొని క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. రాజగోపాల్ పేట ఏఎస్ఐ శ్రీనివాస్ పరుగు పందెం పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సర్పంచ్ పంగ కుమార్, ఎంపీటీసీ తులసి పరమేశ్వర్, రాజగోపాల్ పేట ఎంపీటీసీ సుమలత చందు, పాఠశాల ప్రిన్సిపల్ కె. వర్గీస్,పాఠశాల డైరెక్టర్ పబ్బోజు సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పన దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న ప్రసాదం వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, కార్యదర్శి చకిలం రవి, పీఆర్ఓ ఐత శంకర్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరి కిరణ్, భూంరాజు, కుంచం శంకరయ్య, దొంతుల గురు చరణ్, గందె కిరణ్, రావులపల్లి శ్రీనివాస్, ఇల్లెందుల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ జీవితం నేటి యువతకు ఆదర్శం











నవతెలంగాణ-సిద్దిపేట

నేతాజీ జీవితం నేటి యువతకు ఆదర్శమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం, జిల్లా నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 127 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జాతీయ ఉద్యమంలో ప్రత్యేకమైన పాత్రను పోషించారని, సైనిక చర్య ద్వారా దేశానికి స్వాతంత్రం తీసుకురావాలని విభిన్నంగా ప్రయత్నించాడన్నారు. ఆయన పట్టుదల, కఠోర శ్రమ, అంకితభావం, నిలువెత్తు నిజాయితీ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి మూల రంజిత్ రెడ్డి, కిరణ్, కళాశాల అకాడక్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపాల సుదర్శనం, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్. పి.పల్లవి, డాక్టర్ ఎం. శ్రద్ధానందం, తెలుగు ఆచార్యులు ఎస్.మహేందర్, ఎన్ హరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం వడియారం గ్రామంలో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, ఎస్‌టీయు సంఘాలు కలిసి సోమవారం పుష్పమాల అలంకరణతో జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నవాత్ సురేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ భారతీయుల దాస్య శృంకలాలను తొలగించడానికి నిరంతరం పాటు పడ్డ మహానుభావుడని, అతనిని స్మరిస్తూ, యువత, విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎస్‌టీయు రాష్ట్ర కార్యదర్శి ఈ నర్సింలు మాట్లాడుతూ 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఆంగ్లేయులను దెబ్బ తీయడానికి ఒక సువర్ణవకాశంగా భావించి సైనిక కూటమి ఏర్పాటు చేసి యుద్ధం ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయు రాష్ట్ర కార్యదర్శి వి. నరసింహులు, మండల అధ్యక్షులు మనోహర్, ప్రధాన కార్యదర్శి పెంట గౌడ్, కోశాధికారి సిద్ధరాములు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వై మాధవి, మండల ఉపాధ్యక్షురాలు అమరేశ్వరి, యాదగిరి, సుధాకర్ రెడ్డి, రాథోడ్ శంకర్ సింగ్, భవాని, సునంద, పద్మజ, వసంత, సుమతి, రమేశ్ పాల్గొన్నారు.

ఆర్గానిక్ వ్యవసాయమే మేలు





జెడ్పీటీసీ విజయ్ కుమార్

నవతెలంగాణ-నిజాంపేట

రైతులు రసాయన ఎరువులు వాడొద్దని సేంద్రియ ఎరువులే వాడాలని ఆర్గానిక్ వ్యవసాయమే అందరికీ మేలని మండల జెడ్పీటీసీ పంజ విజయకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతూ మండలంలోని రైతులు రసాయన ఎరువులను వాడొద్దని, సేంద్రియ ఎరువులను వాడాలన్నారు భూమి బలాన్ని కోల్పోతుందని, రసాయనిక ఎరువులు వాడటం వలన మనుషులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే ప్రతి మనిషికి బీపీ షుగర్ లాంటి జబ్బులు వచ్చి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. రైతు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎన్నో సంవత్సరాల నుంచి ఆర్గానిక్ పంటలనే పండిస్తున్నానని మండలంలోని రైతులు కూడా ప్రతి ఒక్కరూ సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. రైతు వేదిక వద్ద సీసీ కెమెరాలు బిగించడానికి తన వంతు సహాయంగా 1.39 వేల రూపాయలను అందజేస్తున్నానన్నారు. ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో పూర్తిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెక్కు అందజేసిన రైతు నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయంపేట ఏవో రాజు నారాయణ, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, ఆర్టికల్చర్ అధికారి రచన, ఏ ఈ ఓ శ్రీలత, కావేరి, చల్మెడ సర్పంచ్, నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, రైతులు పంజా మహేందర్, పెద్ద పైడి శ్రీధర్ రెడ్డి, సెనగపల్లి రాజం, చిన్న పైడి శ్రీనివాస్ రెడ్డి, పప్పుల కిష్టారెడ్డి, గేమ్ సింగు, రవి, వివిధ గ్రామాల సర్పంచులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్, వాసవీ వనిత క్లబ్ 2023 సంవత్సరానికి నూతన కమిటీ సభ్యులను జిల్లా గవర్నర్ మానేపల్లి రామారావు ఆదివారం రాత్రి పట్టణంలోని వైశ్య భవన్‌లో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు రేణిగుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన కమిటీని అభినందిస్తూ, ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి సేవా కార్యక్రమాలు చేసి, నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాపించిన నాటి నుంచి ఎన్నో వేలకోట్ల సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఏ సేవ చేయాలన్న వాసవి క్లబ్స్ ముందుంటున్నాయన్నారు. కమిటీ అధ్యక్షులుగా చింత రాజేంద్రప్రసాద్, కార్యదర్శిగా చకిలం రవి, కోశాధికారిగా బూరుగు వేణు, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా తొడుపునురి కృష్ణవేణి, కార్యదర్శిగా కొమురవెల్లి కల్పన, కోశాధికారిగా తిమ్మిశెట్టి విజయలక్ష్మిలు ఎన్నుకోబడినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, ఇంటర్నేషనల్ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు కొర్తివాడ రాజేందర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు చందా శ్రీధర్, సురేందర్ కుమార్, రాయికంటి రాజేశ్వరరావు, గంప కృష్ణమూర్తి, యాద శ్రీనివాస్, మాంకాల నవీన్ కుమార్, తడకమడ్ల శంకరయ్య, రీజన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్, పుల్లూరు శశాంక్, సిద్దిపేట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గంప రామచంద్రరావు, కొమరవెల్లి అంజన్న, పుల్లూరు శ్రీనివాస్, మంకాల శ్రీనివాస్, సోమ వనజ సోమశివకుమార్ , మంచాల అభినయ్ కుమార్, ప్రదీప్ కుమార్, లింగ శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, శివ శ్రీనివాస్, పిఆర్ఓ అయిత శంకర్, మరియాల వీరేశం, మంకాల సుప్రియ ,మంకాల నాగరాణి, యాద వాసవి, నేతి ఉమా, శివ కల్పన , పుల్లూరి సుష్మ, వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

24న ఎల్లమ్మ-జమదగ్ని కళ్యాణోత్సవం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిధిలోని అక్బర్‌పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేటలో గల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఈ నెల 24న అత్యంత వైభవంగా జరిగే ఎల్లమ్మ-జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొననున్నారని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ చెప్పారు. సోమవారం దుబ్బాకలో విలేకరులతో ఆమె మాట్లాడారు.ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంతో పాటుగా ఇతర కార్యక్రమాల్లో ఎంపి ప్రభాకర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండలాల బీఆర్ఎస్, ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు,పోతారెడ్డిపేట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఎల్లమ్మ-జమదగ్ని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక మందికి ఆరోగ్యం ఖర్చులు అందుతున్నాయని గజ్వేల్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కొలుగూరు ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి అన్నారు. సోమవారం మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి సీఎం సహాయ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన నిరుడు ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడినందున ఆసుపత్రి వైద్యం ఖర్చులకోసం ప్రభుత్వం రూ.2 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎప్ చెక్కులు అందించినట్లు ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో పేదలకు ఆసుపత్రి ఖర్చులకు కొంత తోడ్పాటు అందుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బాధితుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఇచ్చినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-కొండపాక

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి వినతులు ఆయా శాఖల అధికారులు అర్జి దారులు మళ్లీ అర్జి పెట్టుకోకుండా సత్వరమే పరిష్కరించి న్యాయం చేయ్యాలన్నారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు తదితర మొత్తం దరఖాస్తులు 106 స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠిక చదివించాలని వినతి

నవతెలంగాణ-అక్కన్నపేట



జనవరి 26వ గణతంత్ర దినోత్సవ దినోత్సవ సందర్భంగా అక్కన్నపేట మండలంలోని ప్రతి గ్రామంలో పతాకావిష్కరణ సమయంలో ప్రతి ఒక్కరితో రాజ్యాంగ పీఠిక చదివించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు తొందర సాయి తేజ సోమవారం ఎమ్మార్వో ఆఫీసులో అధికారులకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క జెండా ఆవిష్కరణ వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటోలు పెట్టడమే కాకుండా, రాజ్యాంగ గ్రంథం కూడా పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గుండేటి ప్రభంజన్, బండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వరిలో లింగ ఆకర్షణ బుట్టలు ఏర్పాటు చేయాలి



తొర్నాల ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డాక్టర్. ఎస్. శ్రీదేవి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

యాసంగి వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు లింగ ఆకర్షణ బుట్టలు ఏర్పాటు చేయాలని తొర్నాల ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డాక్టర్. ఎస్. శ్రీదేవి అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేటలో యాసంగి వరి సాగు సుమారు రెండు లక్షల ఎకరాల్లో వరి నాటు వేయడం జరిగిందని. వరి పైరులు కొన్ని చోట్ల నారుమడి దశలోనూ, మరికొన్ని ప్రాంతాల్లో పిలకదశలోనూ ఉన్నాయి. గత వారం రోజులుగా కాండం తొలిచే పురుగు రెక్కల పురుగులు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కావున వీటి నివారణకు నివారణ చర్యలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సరిత విజయ్ కోఆర్డినేటర్ ఏరువాక కేంద్రం, రమని, ఏ ఈ ఓ నాగార్జున రైతులు పాల్గొన్నారు.

ఘనంగ ముగిసిన ఉర్స్ ఉత్సవాలు

నవతెలంగాణ-సిద్దిపేట

ముర్షిద్ గడ్డ దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఖత్మే ఖురాన్ దివ్య ఖురాన్ పఠనం, ఖవ్వాలి కార్యక్రమంతో సోమవారం ముగిశాయి. అనంతరం ఆశ్రమ పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ హకీం షరీఫ్ చిష్తి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఆశ్రమాల పీఠాధిపతులు, రాష్ట్రం నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాలు కర్నాటక, మహారాష్ట్ర నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు, కమిటీ సభ్యులు ఖాజా మొహమ్మద్ హకీమ్ షరీఫ్ చిస్తీ, ఖాజా మహ్మద్ సబీర్ షరీఫ్, సయ్యద్ ముఖ్తర్ హుస్సేనీ చిస్తీ, ఐజాజ్ పటేల్ చిస్తీ, ఖాజా సైపుద్దీన్, ఖాజా ఫైజుద్దీన్, మల్లేశం చిస్తీ, ప్రభుదాస్ చిస్తీ, అఫ్జలుద్దీన్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-మిరుదొడ్డి

మెరుగైన సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేసి కంటి వెలుగులో పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఐకెపి సిబ్బందితో పాటు అంగన్వాడి టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. డీఎంహెచ్వో కాశీనాథ్, ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎంపీడీవో రాజిరెడ్డి డాక్టర్ సమీనా పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాలను సోమవారం ప్రత్యేక అధికారి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సరోజిని సందర్శించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరాలలో ప్రభుత్వం ఉచితంగా వైద్య పరీక్షలు చేపట్టి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను మాత్రలను ఇవ్వడంతో పాటు అవసరం ఉన్నవారికి శస్త్ర చికిత్సను చేయిస్తారన్నారు. అలాగే వైద్య, అంగన్వాడి సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గఫూర్, సర్పంచ్ శ్యామల కుమార్, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, మెరుగు యాదగిరి, వైద్యాధికారులు డాక్టర్లు ఆశ్లేష, నాగరాజు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఉమ్మడి రమాదేవి, బ్యాగరి ప్రతిభ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్ : జగదేవపూర్ మండలంలోని అంతయగూడెం గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఎఫ్‌డీసీ ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌ను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేష్ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యం, ముదిరాజ్ సంఘం మండల యువజన అధ్యక్షుడు సురేష్, వైద్యులు, ఉప సర్పంచ్, కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కంటి సమస్యలు నివారించి దృష్టిలోపం లేకుండా చేయడం కోసం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని సిద్దిపేట జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సరోజ, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేపించుకోవాలన్నారు. ఎలాంటి కంటి సమస్య ఉన్న ప్రభుత్వమే ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణి చేస్తుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామ ప్రజలందరికీ అవగాహన కల్పించి కంటి వెలుగు శిబిరానికి తరలించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మున్నయ్య, ఎంపీఓ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.









నవతెలంగాణ-కొండపాక : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు బఫర్ జిల్లా ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. సోమవారం కొండపాక లోని కంటి వెలుగు శిబిరంలో ఏఆర్ మిషన్ టెక్నికల్ ప్రాబ్లం రావడంతో ఆప్తాల మిస్ట్ ఆఫీసర్ శ్రీనాథ్ పరిశీలించి సరి చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టీం సభ్యులు మహేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎస్టీ హాస్టలల్లో సమస్యలను పరిష్కరించాలి

నవ తెలంగాణ-సిద్దిపేట

ఎస్టి హాస్టలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్టి డిడి ఆఫీసర్ ఫిరంగికి ఎస్ఎఫ్ఐ బృందం వినతిపత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్ చార్జీల బకాయిలు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే 12 రూపాయల కటింగ్ చార్జీలు ఏ విధంగా సరిపోతాయో చెప్పాలన్నారు. చలితో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు దుప్పట్లు అందజేయాలని కోరారు. హాస్టల్లో మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. సమయపాలన పాటించని , విధులు సరిగా నిర్వర్తించని హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న ప్రతి ఎస్టీ హాస్టల్లో తనిఖీలు



చేయాలన్నారు. చాలా హాస్టల్లో మంచి నీళ్ల కొరత ఉందని, అలా టాయిలెట్స్ సమస్య ఉందని, తొందరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్ , నాయకులు నరేందర్, అన్వేష్ పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి

బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్

జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్.

నవతెలంగాణ-కొండపాక

భవన నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జనవరి 28న కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధం బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ కార్మికులను కోరారు. సోమవారం కొండపాక, కుకునూరు పల్లి మండలంలోని గ్రామాల్లో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ధర్నా కరపత్ర ఆవిష్కరణ చేసిన అనంతరం చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ ఉచిత మోటార్ సైకిల్ అందిస్తామని 2022-23 బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని, ఈ హామీని వెంటనే అమలు చేయడానికి సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఉచిత మోటార్ వెహికల్ ని అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు అలాగే 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ప్రతి నెల 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన కోరారు అలాగే అందమైన సుందర భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికుడికి ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేయాలని కోరారు. సిద్దిపేట జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అనారోగ్యాల గురైతే వారి సంక్షేమం కోసం ఉచిత సేవ అందించడానికి ఈఎస్ఐ హాస్పిటల్ లేనందున వేల రూపాయలు ప్రైవేట్ హాస్పిటల్ కు రక్షించాల్సి వస్తుందని వెంటనే సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిర్మాణ రంగంలో



పనిచేస్తున్న కార్మికులకి మోటార్ వెహికల్ తో పాటు పెన్షన్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎస్ఐ హాస్పిటల్ సాధన కోసం జనవరి 28వ తారీకు జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. కరపత్రావిస్కరణలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, భవన నిర్మాణ కార్మిక నాయకులు ముత్యాల ఎల్లయ్య, నాగభూషణం, సురేష్ ,మల్లేశం, విజయ్, కుమ్మరి కనకయ్య, శంకర్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ లైటింగ్ రూ. 4.55 కోట్ల మంజూరు

నవ తెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కొరకు 4కోట్ల 55 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా మండలంగా ఏర్పడ్డ దూల్మిట్ట మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ కొరకు మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకు వెళ్లడంతో ప్రభుత్వం సెంట్రల్ లైటింగ్ కొరకు రూ.4.55 కోట్లు ఆర్ అండ్ బి శాఖ నుంచి మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు సెంటర్ లైటింగ్ నిధుల మంజూరుకు సహకరించిన మంత్రులు తన్నీరు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి , జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు

గ్యాస్ కనెక్షన్ ఇప్పిస్తామని

3,500 తీసుకొని పరారైన గుర్తుతెలియని వ్యక్తులు

నవతెలంగాణ-మద్దూరు

గ్యాస్ కనెక్షన్ మంజూరు అయిందని వృద్ధ దంపతుల దగ్గర నుంచి రూ.3500 రూపాయలను గుర్తుతెలియని వ్యక్తులు తీసుకొని పరారైన సంఘటన దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు మన్నే లక్ష్మి శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం కూటిగల్ గ్రామానికి చెందిన తమకు గ్యాస్ కనెక్షన్ ఇంట్లో ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మీకు గ్యాస్ కనెక్షన్ మంజూరు అయిందని గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలంటే రూ.3500 లు ఇవ్వాలని కోరడంతో వారిని నమ్మి గుర్తుతెలియని వ్యక్తులకు రూ.3,500లు ఇచ్చినట్లు వారు తెలిపారు ఎంతసేపు చూసినా గ్యాస్ పొయ్యి సిలిండర్ తీసుకువస్తానని చెప్పిన వ్యక్తులు రాకపోవడంతో తాము మోసపోయినట్లు గుర్తించిన వృద్ధ దంపతులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు

చైతన్యలో ఫుడ్ ఫెస్టివల్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల శాఖ -3 లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సస్య భారత్ అనే అంశంపై విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి తెలిపారు. అకాడమిక్ కోఆర్డినేటర్ నాయుడు ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. విద్యార్థులు సుమారు 150 రకాల వంటలను ప్రదర్శించి, వివరించారు. విద్యార్థులతో పౌష్టికాహార సంబంధమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యం, శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీధర్ , శ్రీవిద్య, డి జి ఎం లక్ష్మణరావు, ఆర్ ఐ రాజు , కోఆర్డినేటర్ నాయుడు విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్, సివిల్స్ ఇంఛార్జి హనుమాన్, ప్రైమరీ ఇంఛార్జి మహాలక్ష్మి, ప్రి ప్రైమరీ ఇంఛార్జి సరిత, ఉపాధ్యాయులు, ఏఓ రాము, పీఈటీలు విజయ్, అజార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిచెక్కులు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సీఎం సహాయ నిధి చెక్కులు అందిస్తూ వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందని పెద్ద గుండవెల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ సిద్ది రాజి రెడ్డి ఆధ్వర్యంలో రాజారాం రూ.30000, సుధాకర్ రూ.12000 ల విలువ గల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను.పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ స్వప్న రవి, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రేమ్ , వార్డ్ మెంబర్లు మహేష్, మాజీ వైస్ ఎంపీపీ గుండెల రవి తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను మొగిపురుగు బారి నుంచి కాపాడుకోవాలి





నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మొగిపురుగు బారి నుంచి రైతులు వరి పంటలను కాపాడుకోవాలని ఏఓ ప్రవీణ్ కుమార్ సూచించారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలో దుబ్బాక, ఆకారం గ్రామాలలో వరి పంటలను పరిశీలించారు. ముందుగా నాటు వేసిన వరి పొలాలలో మొగి పురుగు లేదా కాండం తొలచు పురుగు ఆశించినట్టు, కొన్ని పొలాలలో రెళ్ల రాల్చు పురుగు ఆశించినట్టు గుర్తించామన్నారు. ఈ తెగులు నివారణకు రైతులు క్లోరాంత్ర నిలిప్రోల్ గుళికలు 4 కిలోలు ఎకరకు లేదా కార్టాప్ గుళికలు 8 కిలోలు చల్లాలన్నారు.లేనిచో కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఆస్పిట్ 400 గ్రాములతో కలిపి స్ప్రే చేయాలన్నారు. పంటలో రెక్కల పురుగులు గమనిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏఈవోలు సంతోష్, అస్మా రైతులు నీరటి రాజు, మహేందర్, గంగారాములు, దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి గ్రామంలో వివిధ పంటలను జిల్లా వ్యవసాయ అధికారి కొర్రపాటి శివప్రసాద్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు రైతులను కలిసి వారి పంట పొలాలు పరీక్షించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి పంటలు సాగు చేస్తున్న రైతులు పంటను కాపాడుకోవడం కోసం తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ఏఈఓ శ్రీలత , పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించేందుకు ఉన్న ఏకైక మార్గం విద్య

మంద పాండు, అజ్జు యాదవ్

నవతెలంగాణ-చిన్నకోడూరు



పేదరికాన్ని జయించేందుకు ఉన్న ఏకైక మార్గం విద్య అని జ్యోతి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు మంద పాండు, కాంగ్రేస్ పార్టీ నాయకుడు అజ్జు యాదవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్, యూపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డు మరియు బూట్లు జ్యోతి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు మంద పాండు, కార్యదర్శి తెల్జీర్ శ్రీనివాస్ యాదవ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు మంద పాండు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతు సేవ చేస్తూ వస్తున్నామన్నారు. ధనికులు,పేదవారు అనే బేధం లేకుండా చదువుకోవాలని అన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే మీ లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. యువ నాయకుడు అజ్జు యాదవ్ మాట్లాడుతూ చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో సంస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేశారని ఎంతోమంది పేద విద్యార్థులకు, పేదలకు సాయం అందిస్తున్నారని కొనియాడారు. గ్రామ ప్రజల తరపున విద్యార్థుల తరపున జ్యోతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులకు, కార్యదర్శిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పొన్నాల యాదయ్య, నాయకులు రాజబోయిన శ్రీనివాస్, గుర్రాల మల్లేశం,గాలిపల్లి కనకరాజు, గాలిపల్లి శ్రీకాంత్, చింతల రాజు,వర్కోల్ మహేందర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డీలర్లకు అవగాహన సదస్సు



నవతెలంగాణ -గజ్వేల్

ఇకనుండి ఫర్టిలైజర్స్ యజమాన్యాలకు ఆన్లైన్ లైసెన్సులు తీసుకోవచ్చని మేనేజ్మెంట్ సిస్టం తీసుకొస్తున్నట్లు గజ్వేల్ ఏ డి ఏ బాబు నాయక్ తెలిపారు. సోమవారం గజ్వేల్ రైతు వేదికలో ఫర్టిలైజర్స్ డీలర్స్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ యజమానులకు ఆన్లైన్ ద్వారా వెంటనే లైసెన్సు అందించినందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గజ్వేల్ ఏడీఏ పరిధిలో చేర్యాల, ములుగు, గజ్వేల్ వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని డీలర్లకు ఈ అవకాశం ఉంటుందన్నారు. ఇక నుంచి ఫర్టిలైజర్స్ డీలర్స్ తప్పనిసరిగా ఆనలైన్‌లో డీలర్ యూజర్ ఐడి ద్వార మాత్రమే లైసెన్స్ లో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి వీలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. లైసెన్స్‌లో సేల్ పాయింట్, గోడౌన్లు కచ్చితంగా గూగుల్ లోకేషన్ ద్వార గుర్తించి లైసెన్స్‌లో నమోదు చేయాలన్నారు. డీలర్స్‌కు సంబంధించిన అన్ని వివరాలు ఆనలైన్‌లో పొందు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎడిఎ రాధిక, ఎఓ టెక్నికల్ శివరామకృష్ణ, డివిజన్ల పరిధిలోని వ్యవసాయ అధికారులు, డీలర్స్ పాల్గొన్నారు

పండిట్ జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం



నవతెలంగాణ-కొండపాక

ముఖ్యమంత్రి కేసీఆర్ భాషా పండితుల పోస్టులకు అప్గ్రేడేషన్ కల్పించి పండితులకు మాత్రమే పదోన్నతులు కల్పించాలని భాషా పండితులు కోరారు. ఈ మేరకు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ పరిపాలనాధికారికి, జిల్లా విద్యాధికారి సూపరెండెట్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్ట్ తుది తీర్పునకు లోబడి వెంటనే పండితులకు పదోన్నతులు కల్పించాలని, న్యాయ శాఖ ద్వారా భాష పండితుల పదోన్నతుల సాధ్య అసాధ్యాలను పరిశీలించి త్వరగానిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పండిత జేఏసీ బాధ్యులు బి.శశి కుమార్, ఎం.డీ. అబ్దుల్ రవూఫ్, బి. రాజయ్య,ప్రవీణ్ కుమార్, శివరాజం, రమేష్, సయ్యద్, మహేందర్ రెడ్డి, సత్యం, లతీఫ్, రాజమౌళి, నసీరుద్దీన్, శంకర్, లింగం, నరేష్, రమేష్, రమేష్, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, అమరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఖండన



నవతెలంగాణ-చేర్యాల

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాలలో తిరగనీయవద్దని చేసిన వ్యాఖ్యల పట్ల మద్దూరు జెడ్పిటిసి, కాంగ్రెస్ జెడ్పి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ చేర్యాల, మద్దూరు మండలాల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, బండి శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుల గురించి వాడిన పదజాలం సంస్కారహీనంగా ఉందని ఎమ్మెల్యే తన భాషను, నడవడికను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను వెనకకు తీసుకొని క్షమాపణలు చెప్పాలని, లేనియెడల జనగామ నియోజకవర్గంలో ఆయన పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పార్టీ కౌన్సిలర్లు చెవిటి లింగం, సందుల సురేష్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు ముస్త్యాల యాదగిరి, తుమ్మలపల్లి సంజీవులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఆర్యవైశ్య సంఘం కులదేవత కన్యకా పరమేశ్వరిమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కేంద్రమైన దౌల్తాబాద్ లోని సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, పారాయణం చాలీసా తోపాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పబ్బమాధవి, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పబ్బా మాధవిఅశోక్ దౌల్తాబాద్ టౌన్ అధ్యక్షుడు గంపరవిశ్రావణి, పసుపురి పద్మ ఆంజనేయులు, రేణుక, పుష్పవతి బాలమని మానస విజయలక్ష్మి లలిత అంజమ్మ స్వరూప రాణి నవ్య భాగ్యలక్ష్మి సునీత మహేశ్వరి ప్రభాకర్ శ్రీశైలం, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.